

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి :15 సంచిక: 08 హైదరాబాద్ 2015 డిశంబర్ పేజీలు 40

Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ. 100/-

# 47వ అమరతిధి

అవతారుని 47వ అమరతిధి రెండున్నర రోజులపాటు 2016 జనవరి 30 ఉదయం 8 గంటల నుండి ఫిబ్రవరి 1 మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తున్నారు. కాగా, 2016 జనవరి 31వ తేదీ అత్యంత ప్రధానమైన రోజు. ఆ రోజున అవతార్ మెహెర్‌బాబా సమాధి ఎదురుగా మధ్యాహ్నం 12 నుండి 12.15 వరకు బాబా ప్రేమికులందరూ మౌనం పాటించే సమయమని ప్రత్యేకంగా గుర్తించాలి.

## వసతి సదుపాయం

మెహెరాబాద్‌లో వసతి సౌకర్యం కోరుకునే యాత్రికులు ఒక్కొక్కరికి రూ. 50/- చొప్పున నగదును "అమరతిధి డొనేషన్స్" పేరిట పోస్టల్ మనీ ఆర్డరు లేదా బ్యాంక్ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా మెహెర్‌బాబా ట్రస్టు అడ్రస్సు - 'అమరతిధి డొనేషన్స్", అవతార్ మెహెర్‌బాబా పి.పి.సి. ట్రస్టు, పోస్ట్ బ్యాగ్ నెం. 31, కింగ్స్ రోడ్, అహ్మద్ నగర్, మహారాష్ట్ర - 414 001 పంపాలి. ఇందుకు ఆఖరు తేది 2016 జనవరి 7. ఏడు సంవత్సరాల లోపు పిల్లలకు ఎలాంటి సొమ్ము వసూలు చేయరు. ఎలక్ట్రానిక్ మనీఆర్డర్ ద్వారా మీరు "అమరతిధి డొనేషన్స్" పంపుతున్న ఎడల మీ పేరు ప్రక్కనే ఎంత మంది పురుషులు / స్త్రీలు తెలియచేయాలని కోరుతున్నారు. ముందుగా నగదు పంపలేని పక్షంలో 2016 జనవరి 30, 31 తేదీల్లో దిగువ మెహెరాబాద్‌లోని విచారణ కౌంటర్ల వద్ద ఒక్కొక్కరికి రూ. 100/- చొప్పున చెల్లించవలసి ఉంటుందని ట్రస్టు సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**పరుపులు:** పరుపుల కాంట్రాక్టరు రెండు రోజుల బసకు ఒక్కొక్క పరుపుకు రూ. 50/- చొప్పున అద్దెకు ఇవ్వనున్నారు. ఇందుకోసం ముందుగా -శ్రీమతి ఉషా.అశోక్ సేర్, బంగ్లా నెం. 93, ఉషాకాల్, ఆనంద్‌నగర్, గుల్‌మొహర్ రోడ్, సావేడి, అహ్మద్‌నగర్, మహారాష్ట్ర - 414 003 కు తగిన నగదును మనీ ఆర్డర్ ద్వారా పంపవలెను.

భజనలు, పాటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించదల్చుకునేవారు, శ్రీ మెహెర్‌నాథ్ బి.కల్చూరీ, ట్రస్టీ, అవతార్ మెహెర్‌బాబా పి.పి.సి. ట్రస్టు, పోస్ట్ బ్యాగ్ నెం. 31, కింగ్స్ రోడ్, అహ్మద్‌నగర్, మహరాష్ట్ర - 414 001, అనే చిరునామాకు 2015 డిసెంబరు 31వ తేదీ లోగా తెలియజేయాల్సిందిగా కోరుతున్నారు.

**అమరతిధికి వెళ్ళడానికి, అవతారుని ఆశీశ్శులు అందుకోవడానికి నేటి నుండే సిద్ధంకండి!**

## బాబా సందేశం

బాబా కార్యక్రమాలు నిర్వహించేవారిని ఉద్దేశించి బాబా ఇలా అన్నారు....,

**మీకు బాబా (భగవంతుడు) కావాలా?**

**వలువురి మెచ్చుకోలు కావాలా?? అన్నారు క్లుప్తంగా!!**

**Do you want Baba or appreciation!!**

**- మెహెర్‌బాబా**


**గౌరవ సంపాదకులు**

**మల్లాది కృష్ణానంద్**

**99595-53218,**

**040-6555 3218**

**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**

**దశిక ప్రసాదరావు**

**040-65699611**


## లోపలి పేజీలలో...


1. సంపాదకీయం 5
2. 47వ అమరతిథి 6-7
3. భగవత్సాక్షాత్కారము - దైవీ మానవుడు 8-9
4. మా మాటలు 10-11
5. హిందీ సహవాస్ 12-19
6. లార్డ్ మెహెర్ 20-26
7. యాప్రాల్‌లో ఏకాహం 27
8. మా మాటలు 28
9. డాక్టర్ విలియం డాన్‌కిన్ 29-32
10. ఈస్టన్ గేదరింగ్ 50వ వార్షికోత్సవం 33-35
11. 1965 సం॥ పూనా దర్శన కార్యక్రమ స్వర్ణోత్సవాలు 36-37
12. పూణేలో బాబా దర్శనం, 1965 మే 1-6 సహవాస్ 38-39



**ఉత్తర ప్రత్యుత్తరాలకు**

ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్-500 087
ఫోన్: 99595-53218


### మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# ఆంధ్రా రెస్టుహౌస్

మెహెరాబాద్‌లో బాబావారి అమరతిథికి 2016 జనవరి 30, 31 ఫిబ్రవరి 1వ తేదీలలో హాజరయ్యే బాబా ప్రేమికులకు ఆంధ్రా రెస్టుహౌసు సాదర స్వాగతం పలుకుతోంది. కాగా, అమరతిథికి హాజరుకాగోరు బాబా ప్రేమికులు ఆంధ్రా రెస్టుహౌసులో భోజన / వసతి సౌకర్యాలు కోరువారు తమ వివరాలు 2015 డిశంబరు 31లోగా పంపి ముందుగా రిజర్వు చేసుకోవల్సిందిగా కార్యదర్శి శ్రీ వై. శ్రీనివాస్ (0241-2548544/ 99-12-199978) కోరుతున్నారు.

# పూరీ,రాంచీ,కోల్‌కత్తాలకు

మెహెర్‌బాబా 1916 నుండి 1950వ దశకం దాకా ఒరిస్సాలోని పూరీ, జార్కండ్ రాష్ట్రంలోని రాంచి, కోల్‌కత్తా నగరాలను అనేకమార్లు సందర్శించారు. ఆయా నగరాలలో బాబా మస్తులతో తన విశ్వ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. బాబావారి పాదస్పర్శతో పునీతమైన **ఈ నగరాలను, 2016 ఫిబ్రవరి 11 నుండి 14 దాకా నాల్గు రోజులపాటు పర్యటించాలని, ఆయా ప్రాంతాలలో మెహెర్ ప్రేమిక సహవాస్‌లో ఆనాటి సంగతులు స్మరించుకోవాలని ఒక ప్రత్యేక యాత్ర ఏర్పాటు చేసినట్లు డా. నాగేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.** ఈ యాత్రలో సుమారు 150 మందికి మాత్రం భోజన, బస ఏర్పాటు చేయగల అవకాశం తమకు వుందని, కాబట్టి ఎవరు ముందువస్తే వారి పేర్లు, 150 మందికి మాత్రం లోబడి నమోదు చేసుకోవాలని నిర్ణయించినట్లు డాక్టర్ ప్రసాద్ **(94 40 602754)**తెలిపారు. ఈ యాత్రలో భోజన, బస ఏర్పాటు కయ్యే ఖర్చు నమోదు చేసుకున్న సభ్యులకు విడిగా తెలియజేస్తామన్నారు. రైలు రిజర్వేషన్లు ఎవరికివారుగా చేసుకోవాలన్నారు. ఆసక్తిగలవారు మరిన్ని వివరాల కోసం శ్రీ సత్తయ్య (92475 83467), హైదరాబాద్ సంప్రదించగలరు.

# హెల్ప్‌లైన్

ప్రతి నెలా 25లోగా మెహెర్‌బాబా పత్రిక పోస్టులో మీకు అందేలా తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. ఐతే, ఏ కారణంగానో నెల చివరిదాకా కూడా పత్రిక పోస్టులో మీకు రాకుంటే హైదరాబాద్ బాబా ప్రేమికులు శ్రీ వి.ఆర్.కె.శాస్త్రి (98492 42284), శ్రీ కాగిత రామ్ (99481 28207) లను సంప్రదించగలరు. **మీ ఇ-మెయిల్ అడ్రస్ పంపితే పత్రికను నెట్‌లో పంపగలము.**

## సంపాదకీయం జనవరి 31

నేటి మానవాళి గుర్తుంచుకోవల్సిన రోజు – జనవరి 31
1969 జనవరి 31 నుండి మెహెర్‌బాబా తనను దర్శించడానికి వచ్చిన వారిని
సశరీరులుగా కలవటం మానివేశారు. **అదే అమరతిథి.**
అవతారుడు సర్వే సర్వత్రా వున్న వైనానికి అద్దం పడుతుందీ రోజు.
మెహెర్‌బాబా భౌతికంగా నేడు మన మధ్యన లేకపోయినా
ఆయన తమ కార్యక్రమాల్ని యధావిధిగా నిర్వహిస్తున్నారు.
ఇది వారి విశ్వకార్యక్రమం. అది ఏమిటో ఇతమిద్ధంగా అందరికీ తెలియదు.
బాబావారు సశరీరులుగా వున్నప్పుడు తమ కార్యక్రమాన్ని రెండు స్థాయిల్లో చేసేవారు.
ఒకటి మనందరి కళ్ళకి కనిపించే భౌతిక ప్రపంచం,
రెండవది మన కళ్ళకి కనబడని ఆంతరంగిక ప్రపంచం ద్వారా
తమ దగ్గరకి వచ్చిన అందరి సంస్కారాలనీ ఆయన తీసుకొనేవారు.
తన వద్దకు రాని వారికీ ఈ వరాన్ని ప్రసాదించే వారు.
అవతారుడు యావత్తు మానవాళికి ఆధ్యాత్మికోన్నతి కల్గిస్తున్నాడు.
ప్రపంచంలో ఎన్నో మతాలున్నాయి. ఎందరో అవతార పురుషులున్నారు.
ఒక్కో మతానికి ఒక్కో అవతారుడు. మతాలు వేరైనా అవతారుడు ఒక్కడే.
ప్రతి యుగంలో భూమిపై అవతరిస్తున్న పరాత్పరుడు ఒక్కడే.
పేరు, రూపం, రంగు వేరు అంతే. యుగ యుగాలుగా అవతరిస్తున్న
దేవ దేవుడు ఒక్కడేనన్న నగ్న సత్యాల్ని మనం బాగా జ్ఞాపకం పెట్టుకోవాలి.
అవతారుడు శరీరం వదలిపెట్టినా, సజీవంగానే వుంటారు.
తమ విశ్వ కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే వుంటారు.
వందేళ్ళ వరకూ అవతారుడు చురుకుగా పనిచేస్తూనే వుంటారు.
ఈ కాలంలో మీరు పిలిచినా, పిలవక పోయినా మీకు సహాయం చేస్తాడు.
అయితే వంద ఏళ్ళు అయ్యాక ఆయన విశ్రాంతికి వెళ్ళిపోతాడు.
అప్పుడు కేవలం పిలిచితే పలికే దైవం – అవతారుడు. ఇది అవతారుని ఉవాచ.

* * * * *

2016 జనవరి 31 నాటికి మెహెరాబాద్ వెళ్ళడానికి ఇప్పటి నుండే చాలా మంది తగిన సన్నాహాలు చేసుకుంటున్నారు. మెహెరాబాద్‌లో ప్రతి ఒక్కరూ జనవరి 31, మధ్యాహ్నం 12 నుండి 12.15 దాకా బాబా నామస్మరణలో మౌనం పాటిస్తారు. మెహెరాబాద్ దాకా వెళ్ళలేకపోయినా, మీరెక్కడున్నా ఆ పదిహేను నిముషాలు మౌనంగా భగవన్నామ స్మరణలో గడపాలనుకోవడం ముదావహం!!

# 47వ అమరతిథి



అవతార్ మెహెర్‌బాబా భౌతికంగా నేడు మన మధ్యన లేరు. కానీ, ఆయన తన భక్తులతో, ప్రేమికులతో నిత్య సహచరునిగా వున్నారు. మెహెర్‌బాబాను ప్రేమించే వారికి, ఆయన్ని ఆరాధించే వారందరికీ ఆయన్ని పిలిస్తే ప్రతిక్షణంపలుకుతున్నాడు. మనస్సులో అనుకున్నదే తడవుగా ఆయన వారికి మరింత చేరువగా వుంటున్నాడు. మెహెర్‌బాబా 1969 జనవరి 31న తన భౌతికదేహ త్యాగం చేశారు. మహారాష్ట్రలోని అహ్మద్‌నగర్ జిల్లా కేంద్రానికి సుమారు 5 కి.మీ. దూరంలో గల మెహెరాబాద్‌లో, చిన్న కొండపైన మెహెర్‌బాబా సమాధి వుంది.
ఈ సమాధిని 1930వ దశకంలోనే మెహెర్‌బాబా స్వీయ పర్యవేక్షణలో చాలా నిరాడంబరంగా నిర్మించారు. 2016 జనవరి 31న మెహెర్‌బాబా 47వ అమరతిథి వార్షికోత్సవాలు జరుగుతున్నాయి.
బాబా భక్తులు అధిక సంఖ్యలో జనవరి 30 నాటికే మెహెరాబాద్‌లోగల బాబా సమాధి ప్రాంగణానికి చేరతారు. జనవరి 30, 31, ఫిబ్రవరి 1వ తేదీలలో మూడు రోజులు ప్రత్యేక అమరతిథి కార్యక్రమాలు ఇక్కడ నిర్వహిస్తున్నారు.
కాగా, రాష్ట్రంలో కూడా పలు ప్రాంతాలలో, మెహెర్‌బాబా సెంటర్లలో జనవరి 31న అవతారుని అమరతిథి వేడుకలు జరుపుతారు.

మెహెరాబాద్‌దాకా వెళ్ళలేని వారు పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరులో గల మెహెర్‌స్థాన్‌కు, హైదరాబాద్‌లోనైతే ఈసామియాబజార్‌లోని కోఠి మెహెర్ సెంటర్, లేదా జూబ్లిహిల్సు రోడ్డు నంబరు 36 చివరన గల జూబ్లి సెంటర్‌లకు బాబా ప్రేమికులు పెద్దఎత్తున హాజరవుతారు.

అలాగే, రాష్ట్రంలో గల అన్ని జిల్లాలలో మెహెర్‌బాబా కేంద్రాలున్నాయి. అన్నింటా కూడా అమరతిథి వేడుకలు ఘనంగా జరుపుకునేందుకు పెద్దఎత్తున సన్నాహాలు జరుగుతున్నాయి. అవతార్ మెహెర్‌బాబా 1969 జనవరి 31 మధ్యాహ్నం 12 గంటల సమయంలో భౌతిక దేహత్యాగం చేశారు.

కాబట్టి, మెహెర్‌బాబా భక్తులందరూ మెహెరాబాద్‌లోని బాబా సమాధి దగ్గర జనవరి 31న మధ్యాహ్నం 12 గంటల నుండి 12.15 వరకూ మౌనావతారుడైన మెహెర్‌బాబాను స్మరిస్తూ మౌనంగా ఉంటారు.

అదేవిధంగా అన్ని మెహెర్‌బాబా కేంద్రాలలో ఆ సమయంలో బాబా భక్తులు మౌనం పాటిస్తారు. **ఏదేని కారణంగా, పని ఒత్తిడిలో బాబా కేంద్రాలకు వెళ్ళలేనివారు వారెక్కడ వున్నా జనవరి 31 మధ్యాహ్నం 12 గంటల నుండి 12.15 నిముషాల సమయంలో మెహెరుడిని తలుచుకుంటూ అవతారుని దివ్యాశీశ్శులు పొందగలరు.**

**ఇదొక అరుదైన మహత్తర అవకాశంగా భావించవల్సింది.**

మెహెర్‌బాబా 1925 జూలై 10 నుండి మౌనంలో వున్నారు.

మౌనంగా వుంటూనే ఆయన అనేక సందేశాలు సమస్త మానవాళి కోసం అందజేశారు. మౌనంగా వుంటూనే - ఆయన గాడ్ స్పీక్స్- **'భగద్వచనం'**- అనే గ్రంథం రాశారు. ఇప్పటికే అనేక దఫాలు పునర్ముద్రితమైన ఈ గ్రంథం, కనీసం ఒకసారైనా చదవమని బాబా తన భక్తులను కోరారు.

ఈ గ్రంధాన్ని మహాత్మాగాంధీకి, భారత తొలి ప్రధాని పండిట్ జవహార్‌లాల్ నెహ్రూ, ఇలా పలువురు పెద్దలు- ప్రముఖులకు సయితం బాబా భక్తులు అందజేశారు. అన్ని బాబా కేంద్రాలలో భగవద్వచనం ప్రతులు లభ్యమవుతున్నాయి.

మెహెర్‌బాబా మానవ రూపంలో వచ్చిన సాక్షాత్తూ ఈ యుగావతారుడు, భగవంతుడు. భగవంతుడు మానవరూపంలో మన మధ్యకు వచ్చినప్పుడు ఏ యుగంలోనైనా - భగవంతుడిని దరిచేరి, ఆదరించి, ప్రేమించిన వారి సంఖ్య పరిమితంగానే వుంటుంది.

అవతారుని అమరతిథికి 2015 జనవరి 31న హాజరయ్యేందుకు మీరిప్పటినుండే తగిన ఏర్పాట్లు చేసుకోగలరు.

# భగవత్సాక్షాత్కారము - దైవీ మానవుడు

(వి.ఆర్.కె. శాస్త్రి, సికింద్రాబాద్)

మనోనాశనము ద్వారా భగవత్సాక్షాత్కారమును పొందుట ప్రతి మానవుని జీవిత గమ్యం. భగవంతుడిని ప్రేమించవలసిన విధంగా ప్రేమించి, భగవంతుడిని ప్రేమించుట జీవిత గమ్యమని తెలుసుకుని, మనము భగవంతుని కొరకే జీవించి, భగవంతుని కొరకే మరణించి భగవత్ సాక్షాత్కారం పొందాలి. నీ ప్రాణం పోయినా, మొత్తం ప్రపంచం గెలిచేసినా భగవత్సాక్షాత్కారం పొందుటకు నీ హృదయాంతరాళలో నుండి నువ్వు ఎప్పుడైతే సిద్ధపడతావో, బహుశ అప్పుడు నీవు దివ్య ప్రేమ యొక్క మార్గంలో ప్రవేశించావని చెప్పవచ్చున్నారు అవతార్ మెహెర్‌బాబా. ఇంకా భగవత్సాక్షాత్కారం, దాని స్థితిగతులు, మానవులు దానిని పొందుటకు దైవీ మానవునిగ తను చేయు సహాయం, దానిని పొందిన వక్తి లక్షణములు గురించి మెహెర్‌బాబా ఈ విధంగా పూర్తి వివరణ ఇచ్చారు. “ఒక వ్యక్తి భగవత్సాక్షాత్కారం పొందినప్పుడు అతడు అనంతశక్తి, జ్ఞాన, ఆనందమును కలిగియుంటాడు. పైకి కనపడక అంతర్నిహితంగ వుండు ఈ అంతరంగిక అనుభవ స్వభావములు భగవత్సాక్షాత్కారం పొందిన వారందరిలోను ఒకే విధంగా వుంటాయి. ప్రపంచములోని సకల జీవుల వాస్తవ లక్ష్యం భగవత్సాక్షాత్కారము. ఇహ సౌఖ్యం ఎంతటి గొప్పదైనా కాని అది భగవత్సాక్షాత్కారపు అనంత ఆనందము యొక్క నిరంతరం కదిలిపోవు నీడ. ప్రాపంచిక జ్ఞానమంతా ఎంతటి సంపూర్ణ అవగాహనతో కూడినదైనా కాని అది భగవత్సాక్షాత్కారం యొక్క పరిపూర్ణ సత్యమును మరుగుపరుచునది. అత్యంతాధిక మానవశక్తి అంతా యెంతటి గొప్పవైభోవోపేతమైనదైనా కాని అది భగవత్సాక్షాత్కారములో ఒక భాగము. ఈ విశ్వములోని ఉదాత్తత, సౌందర్యము, ఆకర్షణ కలిగియున్నవి అన్ని, ఘనమైనవి, లాభసాటియైనవి, ఉత్తేజపరచునవి అని, అదృశ్యంకాని, మాటలతో వివరింపలేని భగవత్సాక్షాత్కారము యొక్క వైభవములో కేవలం ఒక లేశపు వంతు భగవత్సాక్షాత్కారం యొక్క శాశ్వత ఆనందము, పరిపూర్ణ సత్యము, అనంతశక్తి, అదృశ్యంకాని వైభవం యేమిలేకుండా ఊరకనే వచ్చేవి కావు. ప్రపంచములోని సకల జీవుల (సృష్టి) హృదిలో దాగియున్న ఈ నిధిని సంక్రమింపచేసుకొనుటకు ముందు వ్యక్తిగత ఆత్మ పరిణామ క్రమములో అంతా బాధ, పోరాటంతో కూడిన ప్రసవ వేదన యొక్క వ్యధననుభవించాలి. దైవీ మానవుడు వుండు పరిపూర్ణత్వ స్థితి, సకల రూప ద్వంద్వము, విరుద్ధములకు అతీతమైనది. పరిమితి లేని, స్వేచ్ఛ, బలహీనపరచలేని పూర్ణత్వము, శాశ్వత మధురిమ, అజరామర ప్రసన్నత,

స్వచ్ఛమైనన దివ్యత్వము, నిరోధింపబడని సృజన వున్నది ఈ స్థితి.
దైవీ మానవుడు ఏకకాలంమందు విశ్వమునకు ప్రభువు మరియు సేవకుడు అని చెప్పవచ్చును, తన ఆధ్యాత్మిక బహుమతిని సర్వులపైనను, కొలత (పరిమితి) లేకుండా సమృద్ధిగ కురిపించువానిగ అతడు విశ్వమునకు ప్రభువు, అందరి భారమును నిరంతరం భరించి, వారు లెక్కలేనన్ని ఆధ్యాత్మిక కష్టములను అధిగమించిటకు సహాయపడువానిగ అతడు విశ్వమునకు సేవకుడు. దైవీ మానవుడు ఒకడే ప్రభువు, సేవకుడు అయినటులే, అతడు మహత్తర ప్రేమికుడు, అసమాన్య ప్రియతముడు కూడ. అతడు ఇచ్చు లేక తీసుకొను ప్రేమ ఆత్మను అజ్ఞానము నుండి విముక్తి చేయగలిగినది. ప్రేమను ఇచ్చుటలో, అతడు దానిని ఇతర రూపములలో తనకు తాను ఇచ్చుకొనును, ప్రేమను తీసుకొనుటలో తనదైన దయ ద్వారా మేల్కొల్పబడిన ప్రేమను అతడు తీసుకొనును. ఈ దయయే విధమైన బేధములు లేకుండా అతడు అందరిపైన నిరంతరం కురిపించునది.
ఒక వ్యక్తి దైవీ మానవుడు కురిపించు బహుమతి జల్లును మితిలేకుండ అంగీకరించినచో (తీసుకొనినచో) అతడు ఒక సంబంధమును యేర్పరచుకుంటాడు. ఈ సంబంధం అతడు ముక్తి, మరియు భగవత్సాక్షాత్కారమును పొందు వరకు అతడితో నిలిచివుంటుంది. భగవంతుడి గురించిన ఎరుకలేక పోవుట కంటే భగవంతుడి గురించి తెలుసుకొనుట (పరిశీలన) మంచిది. భగవంతుడి గురించి తెలుసు. కొనుట కంటె భగవధానుభూతిని పొందుట మంచిది. భగవదనుభూతిని పొందుట కంటె భగవదనుభవమును పొందుట మంచిది. భగవదనుభవమును పొందుట కంటె భగవంతుడగుట మంచిది.
భగవంతునిలో తనను తాను కోల్పోవుట ద్వారా భగవదైక్యము (భగవత్సాక్షాత్కారము) పొందినప్పుడు మాత్రమే సాధకునకు భగవంతుడి నిజ ధర్మ (స్వభావ) స్థాయి తెలియగలదు. వ్యక్తిగత ఆత్మ, పరమేశ్రేష్ట విశ్వాత్మతో తన సామ్యమును (తనెవరో) పూర్తి చైతన్యముతో గ్రహించ గలగాలి. భగవత్సాక్షాత్కారము ద్వారా కలుగు నిజమైన ఆనందము, విశ్వములోని భౌతిక, మానసిక బాధనంతటిని భరించియైన పొందదగినది. అప్పుడు అంతటి బాధయు అసలు లేదని, భరించలేదని అనిపిస్తుంది. ఒక వ్యక్తికి దైవత్వం యొక్క అనుభవం వాస్తవంగా లేకుండా, మాటలలో వివరింపలేని ఆ ఆనందం యొక్క స్వల్ప భావన అయిన కలుగుట సాధ్యం కాదు. భగవత్సాక్షాత్కారము యొక్క ఆనందము స్వయం పోషకమైనది, శాశ్వతమైనది, నశింపనిది, అవధులు లేనిది, వర్ణనాతీతమైనది, ఈ ఆనందం కొరకు ఉనికిలోనికి (ఉబికి) వచ్చినది ప్రపంచం నేను వున్నది ఈ ప్రేమ, సత్యము కొరకు. వ్యధా భరిత (బాధాతప్త) మానవాళికి నేను చెప్పునది: ఆశావహులై వుండండి..., విజయాలలో కెల్ల విజయమైన 'నిన్ను నీవు జయించుట'ను సాధించుటకు (గెలుచుకొనుటకు) నీకు సహాయము చేయుట కొరకు నేను వచ్చాను".

# తణుకులో మెహెర్ సహవాస్

2015 నవంబరు 22న తణుకు ప.గో.జి. అవతార్ మెహెర్ బాబా సెంటర్ 16వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ముందుగా, బాబా సప్తవర్ణ పతాకాన్ని, మెహెర్‌బాబా ట్రస్ట్ చైర్మన్ శ్రీ శ్రీధర్ కేల్కర్ ఎగురవేసి ప్రేమిక సహవాస్‌ను లాంఛనంగా ప్రారంభించారు. తణుకు పట్టణ పుర వీధులలో నగర సంకీర్తన నిర్వహించారు. సహవాస్‌కి డా. విజయసారధి అధ్యక్షత వహించారు. ఆంధ్ర సెంటర్ కార్యదర్శి శ్రీ మెహెర్ ప్రసాద్ రాజు, శ్రీ కోడూరి తులసి వరప్రసాద్, శ్రీ యు. బాపిరాజు, శ్రీ కె.ఎల్. రామకృష్ణ మూర్తి, శ్రీ పనసన్న తదితరులు బాబా సందేశాలపై ప్రసంగించారు. శ్రీ శ్రీధర్ కేల్కర్ మాట్లాడుతూ, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా బాబా కొంగును ధృడంగా పట్టుకోవాలని హితవు పలికారు. శ్రీమతి లతా విష్ణూ రావు రచించిన "మౌన ప్రతిధ్వని" అను పుస్తకాన్ని శ్రీ తణకు శర్మ గారు ప్రచురించగా శ్రీ శ్రీధర్ కేల్కర్ ఆవిష్కరించారు. శ్రీ శర్మ గారు కుటుంబం ప్రతి ఏటా పేద విద్యార్థులకు అందజేసే ఆర్థిక సహాయాన్ని బాబావారి ప్రేమ కానుకగా ఈ ఏడాది ఓ యం.బి.ఎ. విద్యార్థినికి అందజేశారు. భార్గవి సిస్టర్స్, ధవళేశ్వరం చక్కని భజన గీతాలు ఆలపించారు.

# జూబ్లిహిల్స్ 29వ వార్షికోత్సవం

జూబ్లిహిల్స్, హైదరాబాద్ కేంద్రం 29వ వార్షికోత్సవం 15.11.2015న ఘనంగా జరిగింది. బాబావారి సప్తవర్ణ పతాకావిష్కరణ శ్రీ పి.ఎస్.కె. శర్మ, శ్రీమతి భాస్కరమ్మ చేశారు. కుమారి సంప్రీతి, కుమారి మెహెర్ ప్రీతి బాబా సందేశాలపై నృత్య ప్రదర్శన చేశారు. సహవాస్ కార్యక్రమాన్ని కుమారి రమ్య విశ్వనాథ్, శ్రీ యం.ఆర్.కె. బాలాజి నిర్వహించారు. గోపీ బృందం, పందుగ రమణ తదితరులు కడు రమ్యంగా భజన గీతాలు ఆలాపించారు. శ్రీ కిషన్‌రావు, శ్రీ వి. ఎస్. రావు, శ్రీ ప్రసాద్‌రాజు, శ్రీమతి గౌరి, శ్రీ కళ్యాణ్ తదితరులు బాబా సందేశాలపై ప్రసంగించారు. శ్రీ రాజేంద్ర మెహెర్ కార్యదర్శి నివేదిక సమర్పించారు. బాబా కార్యక్రమాల్లో యువత చురుగ్గా పాల్గొనాలని కోరారు. జూబ్లిహిల్సు బాబా కేంద్రం సైబర్ టవర్సు దగ్గర వున్నవానికి కూడా స్పష్టంగా కనబడేలా మెహెరాబాద్ బాబా సమాధిపై వున్న డోం మాదిరి నిర్మాణం చేపట్టాలని శ్రీ బి. క్రిష్ణయ్య ప్రతిపాదించారు. ప్రస్తుతం, బాబా కేంద్రం మునుపటిలా దూరం నుండి కనబడటం లేదన్నారాయన. ఐతే, ఇందుకు కార్యనిర్వాహకులు ఎవరూ తమ అభిప్రాయాన్ని సూటిగా తెలియజేయక పోవడం ఓ విశేషం!!

# పార్వతీపురం వార్షికోత్సవం

విజయనగరం జిల్లా, పార్వతీపురం బాబా సెంటర్ వార్షికోత్సవాన్ని 2015 డిశంబర్ 13న ఘనంగా జరుపుకున్నట్లు కార్యదర్శి శ్రీ బాలక్రిష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

# గోపాలపురం బాబా సెంటర్

కోరి గోపాలపురం బాబా సెంటర్ నందు బాబా జన్మదిన కార్యక్రమాలలో భాగంగా 27.10.2015 నుండి 25.02.2016 వరకు ప్రతిరోజు సాయంత్రం బాబా సెంటర్ నందు 7 నుండి 8 గంటల వరకు సత్సంగ్ ఏర్పాటు చేసినట్లు కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీ కె.వి. సూర్యనారాయణ, తాపేశ్వరం



తొలి తరం తెలుగు బాబా ప్రేమికులు శ్రీ కొమరిగిరి వెంకట సూర్యనారాయణ, (ఎమ్.ఎ., బి.ఇ.డి) 83వ ఏట 2015 నవంబరు 7న, బెంగళూరులో బాబా నామస్మరణతో అవతారునిలో ఐక్యమయ్యారు. శ్రీ సూర్యనారాయణ 1954లో బాబాని తొలిసారిగా దర్శించుకున్నారు. ఆదర్శ అధ్యాపకునిగా, బాబా సాహిత్యాన్ని ఔపాసన పట్టిన ఉపన్యాసకునిగా గత నలభై సంవత్సరాలు పలు బాబా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. మెహెర్ యుగ, అవతార్ ఆంగ్ల మాసపత్రికలకు ప్రధాన సంపాదకునిగా వున్నారు. 1960 ప్రాంతంలో నిడదవోలులో బాబా ఆదేశానుసారం శ్రీ కుటుంబశాస్త్రి నిర్వహించిన 'మెహెర్ సమితి'లో చురుకుగా పాల్గొన్నారు. తెలుగునాట అనేక బాబా కేంద్రాలను ఆయన నెలకొల్పి, నిరంతరం బాబా సేవలో తరించిన ధన్యుడు శ్రీ సూర్యనారాయణ.

# హిందీ సహవాస్



1955 నవంబరు 22. ఆ రోజున బాబా మెహెరాబాద్‌కు ఉదయాన్నే 7.40 కల్లా విచ్చేశారు. బాబా మండలి సభ్యులతో కొంతసేపు ముచ్చటించి, అనంతరం సమావేశహాలుకు వచ్చారు. ఎప్పటిలాగానే, సహవాసీలతో మాట్లాడుతూ, నిన్న రోజు రాత్రి నిద్ర బాగా పట్టిందా? అలా నిద్ర పట్టనివారుంటే లేచి నిలబడమన్నారు. కొంతమంది లేచి నిలబడ్డారు. వారికి నిద్రపట్టకపోవడానికి అనేక కారణాలు చెప్పారు. రాత్రిళ్ళు నిద్రపట్టకపోతే గాభరా పడాల్సిన పనేమీలేదన్నారు బాబా. రెండు మూడు గంటలు నిద్రపోతే సరిపోతుందన్నారు. నిద్రపోవడానికి ప్రయత్నించండి. అదే పనిగా దాని గురించి చింతించకండన్నారు. ఏమైనప్పటికీ నిద్రపట్టకపోతే దాని గురించి అతిగా ఆలోచించొద్దన్నారు. సహవాసీగా వచ్చిన నిరంజన్ షా ఆరోగ్యం బాగాలేకపోవడంతో గత రాత్రంతా ఢిల్లీ నుండి వచ్చిన బాబా ప్రేమికుడు వాస్ డియో కెయిన్ నిరంజన్ ప్రక్కనే రాత్రంతా వున్నాడు. కెయిన్‌ని దగ్గరగా పిలిచి, బాబా తన ఆలింగనం ఇచ్చారు. రావ్ సాహెబ్ రాం అనే సహవాసీ బాబాతో ఇలా అన్నాడు. గత రాత్రి నా తల ఎవరో నరికేసినట్లు కలగన్నానన్నాడు. అయినా ఇంకా బ్రతికేవున్నానని అన్నాడు. ఓ అలాగా !! నిజ జీవితంలో నీ తల లేకుండా బ్రతకివుండకల్గాలి. అది ఆశ్చర్యం కల్గించే విషయం అని బాబా చమత్కరించారు.!!

ధగ్‌వాన్ అనే ప్రాంతం నుండి వచ్చిన విష్ణు అనే సహవాసీ తానుగన్న కల గురించి వివరిస్తూ గత రాత్రంతా బాబా భజన గీతాలు ఆలాపిస్తున్నట్లు కలవచ్చిందన్నాడు. .

అంతలోనే బాబా చుట్టూవున్నవారు ఒక్కొక్కరే కిందపడిపోవడం గమనించాను. ఇది చూసి నేను భయపడ్డాను. ఐతే అంతలోనే బాబా మండలి హాల్లోకి వచ్చి సహవాసీల మధ్య కూర్చున్నట్లు కలగన్నానని చెప్పాడు. మరో సహవాసీ గత రాత్రి తన కలలో బాబా ఆరంగాం ప్రజానీకానికి తన అనంతమైన ప్రేమ అందించడం చూశానని చెప్పాడు. మరొకతనయితే గత రాత్రంతా నిద్ర పోకుండా బాబా చిత్రపటంకేసి చూస్తూ కూర్చున్నానన్నాడు. మీకు నిద్ర పడితే మంచిది. లేదంటే నా ఫోటో కేసి చూస్తూవుండటం మంచిదే అన్నారు బాబా. తాను అమెరికా పర్యటనలో వున్నప్పుడు డాక్టర్ నీలూకు సుమారు మూడు నెలలపాటు నిద్రేలేదన్నారు. ఎందుకంటే రాత్రంతా నా గది కాపలా వుండేవాడు. పగలు నిద్రపొమ్మన్నా, అతనెప్పుడూ మా వెన్నంటే వుండేవాడు. ఐనప్పటికీ నీలూ అరోగ్యంగా ఆనందంగా వున్నాడు. అతని ఆరోగ్యం భేషుగ్గా వుంది. యుగయుగాలుగా మీరందరూ మంచి గాఢ నిద్రలో వున్నారు. మిమ్ముల్ని మేల్కొల్పడానికే నేనిప్పుడొచ్చానన్నారు బాబా.

ఆ రోజున పేదల అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సహవాసీలలో వున్న ఆదర్ష్ ఖరే ఏమన్నాడంటే, రామావతారంలో ఒక పేద పడవనడిపేవాడు నీ పాదాలు కడిగి నీకు పూజలు చేసుకున్నాడు. అందుకు ప్రతిగా నీవు ఈ అవతారంలో పేదల కాళ్ళు కడిగి వారికి సేవలందిస్తున్నావా? బాబా అన్నాడు. నీవనుకున్నది నిజమే.. నేనెందుకు ఈ పేదల సేవ చేపట్టానో చెబుతాను. వినండి. ఇది కూడా నిజమే అన్నారు !! నేను మస్తులకు అనేక సేవలు చేస్తున్నాను. ఎందుకంటే వారు నా దేహంలో ఒక్కొక్కరు ఒక్కొక్క అంగంలాంటివారు. ఒకరు కన్ను, మరొకరు ముక్కు, మరొకరు చెవి. ఒకరు ఎడమ చేయ్యయితే, మరొకరు కుడి భుజమన్నారు. నా దేహంలో ప్రతి అంగం ప్రధానమైనదే కదా అన్నారు. నేను అందరికన్నా ఉన్నతుడను. అలాగే చిన్నవారిలో చిన్నవాడిని కూడా అన్నారు.

నేను ప్రేమ మహాసాగరుడుని. నా ప్రేమను మీకందిస్తూ, మీ ప్రేమను అందుకుంటానని బాబా అన్నారు. నేను మీతోనే వున్నానన్నారు. ప్రియతముడు, ప్రేమికుడు..ఇద్దరూ ఒక్కరే అని బాబా అన్నారు.

చివరాఖరకు, మీ జీవిత లక్ష్యమైన బ్రహ్మైక్యాన్ని మీరు సాధించాక, మిమ్ముల్ని మీరే ప్రేమించుకుంటున్నారన్న సంగతి మీకు తెలుస్తుందని బాబా స్పష్టం చేశారు. భగవద్వచనం గ్రంధంలో అవతారునికి, సద్గురువుకు గల తేడాను స్పష్టంగా వివరించాను. ప్రతి అవతారకాలంలో భగవంతుడు మానవ రూపధారిగా జన్మిస్తాడు. అదే సద్గురువు విషయంలో మానవునిగా జన్మించి బ్రహ్మైక్యం సాధిస్తాడని, భగవద్వచనంలో స్పష్టం చేశానని బాబా చెప్పారు.

నిజానికి ఈ భూమ్మీదకు నన్ను పంచ సద్గురువులు తీసుకువచ్చారు.

శ్రీమతి సత్యవతి

ఈ భూమ్మీద నేను ప్రతి జీవరాశిని వారి చైతన్యస్థాయిలో నేను చూస్తుంటాను.
అతి చిన్న జీవి చీమ నుండి మానవుని దాకా నేను అందరిలో సమానంగా వున్నాను.
ఈ రోజున పేదవారిలో పేదవాడిగా వుండి వారి పాదాలు కడుగుతున్నాను.
నేను వారి పాదాలు కడుగుతున్నప్పుడు మీరు నా నామం తలుచుకోండి.
మీ సమస్త సంస్కారాలు సమసిపోతాయి. లేదంటే మీ ఇష్ట దైవాన్ని, మీ మతాచారం ప్రకారం..రాముడ్ని కానీ, రహీంనైనా తలుచుకోండి. ఏ నామం మీరు తలుచుకున్నా ఫరవాలేదు. నేను సాధికారికంగా చెబుతున్నాను.
నేను ఉన్నతోన్నుతడను. సత్యం ఎప్పుడూ సత్యమే. అందులో ఏమీ మార్పు వుండదు.
సత్యాన్ని దాచలేం. సత్యాన్ని మార్చలేం. నిజం మాట్లాడవల్సి వచ్చినప్పుడు అందుకు మరో మార్గం ఏదీ వుండదు. ఆ మార్గాన్ని సత్యం ద్వారానే చేరగల్గుతాం.
ఇందులో దాగుడుమూతలు ఏమీ వుండవు సుమీ అన్నారు.
నా మాటల్లోని నిజం మీకు ఏదో ఒక రోజున తెలుస్తుంది.
ఆ అనుభవంతో in eternity టైంకి ఏమీ ప్రాధాన్యత లేదని మీరు గమనిస్తారు.
ఉదాహరణకు సుమారు 600 సంవత్సరాల క్రితం ఏముంది? అంతకంటే ముందు, మరీ అంతకంటే ముందు ఏముంది? అని ప్రశ్నిస్తే భగవంతుడు ఒక్కడే వున్నాడు.
అప్పుడూ వున్నాడు. ఇప్పుడూ వున్నాడు. ఎప్పటికీ వున్నాడని మీకు తెలుస్తుంది.
మీ పరిమిత మనస్సుతో, అనంతమైన ఆలోచనలతో మీకీ విషయం ఇప్పుడు బోధపడదు.
imagination is limitless and where there is no end, there is eternity. ఇక్కడ చెప్పుకోవల్సింది ఏమంటే...టైం అనేది ఏమీ లేదు.
భగవంతుడు అనంతుడు. అన్ని కాలాలలో వున్నాడు. ఆయన అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ వున్నాడు. దేవుడికి భూత, భవిష్యత్, వర్తమానాలంటూ ఏమీ లేదు.
నేడు కానీ, గతంలో కానీ, ఏమీ జరుగలేదు.
There is nothing except the present moment,
which is from the begininingless begininining.
ఉన్నదంతా నేడు మాత్రమే. ఇదంత సులువుగా అర్థం కాదు.
ఎందుకంటే ఇది మానవ మేథకు అందని విషయాలు అని బాబా అన్నారు.
పేదల అన్నదాన కార్యక్రమం ఉదయం 8.45కి ప్రారంభమైంది.
సుమారు ఒక గంట సేపు కొనసాగింది. పేదవారందరూ పురుషులు, స్త్రీలు కలిపి మొత్తం 250 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాబా వారందరి కాళ్ళు కడిగి, చేతిలో నాల్గురూపాయలు దక్షిణగా ఇచ్చారు. బాబా పేదల కాళ్ళు కడుగుతున్న సమయంలో అంతక్రితం జరిగిన సహవాస్‌లలో హిందువులు పరబ్రహ్మ పరమాత్మ అని, ముస్లింలు అల్లాహ్ - హూ - అక్బర్ అని నామజపం చేశారు.

పేదవారి కాళ్ళు కడిగే సమయంలో బాబా స్వయంగా పేదవారు వచ్చి నిల్చునే స్టూల్‌ను స్వయంగా తన చేతులతో శుభ్రపరిచారు. ఇదేదో మన సంస్కారాల నిర్మూలనుకు, శుభ్రతకు శుభసూచకంగా బాబా చేశారనిపిస్తుంది. పేదవారి కాళ్ళు కడిగాక శుభ్రమైన పొడి తువ్వాలతో తుడిచి, మండలి సభ్యుడైన పెందూని ఆ తువ్వాలాను అగ్నిలో తగులపెట్టమన్నారు. ఈ దఫా వచ్చిన పేదవారిలో చాలామంది గుడ్డివారున్నారు. కొందరు కుష్ఠు వ్యాధిగ్రస్తులున్నారు. అనంతరం బాబా తన గదిలోకి వెళ్తూ హమీర్‌పూర్ ప్రేమికుడు శ్రీవాస్తవకు ఆలింగన భాగ్యం ఇచ్చారు. ఆ పిదప సుమారు పది నిముషాలలోపుగానే బాబా తిరిగి సమావేశమందిరంలోకి వచ్చారు. అబ్దుర్ రహమాన్ బాబావారి ఎదుట భజన గీతాలు ఆలాపించాడు. ఆ తర్వాత అందరూ మధ్యాహ్న భోజనానికి నిష్క్రమించారు. భోజనాలయ్యాక చాలామంది ప్రేమికుల్ని విడివిడిగానూ, బృందాలుగా బాబా కలుసుకుని ముచ్చటించారు. మండలిసభ్యుడైన భావూజీ భార్య రమా కల్చూరీ సోదరుడు ధీరజ్ ఈ సహవాస్‌లో పాల్గొన్నాడు. బాబా రమా కల్చూరీ, ఆమె పిల్లలు ఎలా వున్నారని వాకబు చేశారు. మండలి సభ్యుడైన భావూజీ తనతోపాటు మెహెరాజాద్‌లో వుంటున్నాడు. కాబట్టి భావూజీ భార్యని, ఆయన ఇద్దరు పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోమని బాబా ధీరజ్‌తో అన్నారు. వారికి ఎటువంటి కష్టం రాకుండా చూసుకోమని హెచ్చరించారు. ధీరజ్‌ని హిందీ సహవాస్ అయిపోయాక, మెహెరాజాద్‌లో ఓ నెల రోజులపాటు వుండటానికి అనుమతించారు. కానీ, ఒక వారం రోజుల్లోనే తిరిగి స్వగ్రామం పంపేశారు. అలా బాబా ఎందుకు పంపివేశారో ఆతనికి ఇంటికి తిరిగి వెళ్ళాక కానీ అర్థం కాలేదు. ఆ తర్వాత ఇంటి దగ్గర ఆతను ఉండాల్సిన అత్యవసర పరిస్థితి తలెత్తింది. ఇదంతా అవతారుని లీల అని అతనికి అప్పుడు తెలిసొచ్చింది. ఆ రోజు వ్యక్తిగతంగా చాలా మంది సహవాసీలతో మాట్లాడాక బాబా తన కారులో సాయంత్రం 5 గంటల ప్రాంతంలో తిరిగి మెహెరాజాద్‌కు తిరిగి వెళ్ళారు. ఆ మర్నాడు నవంబరు 23న బాబా మెహెరాబాద్‌కు ఉదయాన్నే 7.30 కల్లా వచ్చారు. ముందుగా మండలివారితో ఓ అరగంట మాటామంతీ అయ్యాక, సహవాసీల నడుమకి వచ్చారు. ఎప్పటిలా గతరాత్రి నిద్రపట్టని వారిని లేచి నిలబడమన్నారు. వారికి నిద్రపట్టకపోవడానికి గల కారణాలు చెప్పమన్నారు. ప్రీతమ్ సింగ్ అనే ప్రేమికుడు లేచి నిలబడి, నాకు నిద్రపట్టకుండా చేసింది నీవే బాబా అన్నాడు. రాత్రంతా బాబా మెళుకువగా వుంటే, నేనెలా నిద్రపోగలను అని బాబాతో అన్నాడు. బాబాకు ఈ మాటలు నచ్చాయి. ప్రీతమ్‌సింగ్‌ని దగ్గరగా పిలిచి ఆలింగనమిచ్చారు. డెహ్రాడూన్ ప్రేమికుడైన లాల్ బాబాతో మాట్లాడుతూ నీవు డెహ్రాడూన్‌లో మాతో గడిపిన మధుర క్షణాలు గుర్తుకుచేసుకుంటూ వుంటే నాకు రాత్రి నిద్ర పట్టలేదన్నాడు. ఈ మాటలు చెబుతుంటే

ఆతని కళ్ళు నీళ్ళతో నిండాయి. మాట తడబడింది. రుద్ధ కంఠంతో బాబాకు ఈ మాటలు చెప్పేసరికి, అవతారుడు దగ్గరగా పిలిచి ప్రేమతో ఆతనికి అలింగనం ఇచ్చారు. మరో సహవాసీ తన నిద్ర లేమికి మరో రకమైన కారణం చెప్పాడు. మేం నవంబరు 25 దాకా మెహెరాబాద్‌లో వుండాలని వస్తే, నీవేమో నవంబరు 24న తిరిగి మా వూళ్ళకు వెళ్ళిపొమ్మంటున్నారని వాపోయాడు. తానిక్కడికి రావడానికి తన ఉద్యోగంలో ఎంతో కష్టబడి సెలవు సంపాదించానన్నాడు. తీరా నిన్నటిరోజున ఒక రోజు ముందుగా ఇళ్ళకు వెళ్ళమనగానే రాత్రంతా ఆ ఆలోచనలతో నిద్రపట్టలేదని, బాబాకు ఫిర్యాదుగా చెప్పాడు. బాబా కూడా నవ్వుతూ, నీవు నవంబరు 25దాకా మెహెరాబాద్‌లో వుండటానికి అనుమతిస్తున్నానన్నారు. ఐతే తాను మాత్రం ఆ రోజు ఇక్కడకు రాలేనన్నారు. ప్రస్తుత హిందీ సహవాసీలు వెళ్ళిన తర్వాత తిరిగి వచ్చే మరాఠీ గ్రూపుకు సంబంధించిన విషయాలు చూసుకోవాలి కదా!! అందుకని తాను రాలేనన్నారు. ఏది ఏమైనా ఆతడిని నవంబరు 25దాకా వుండటానికి మాత్రం అనుమతిస్తున్నామని చెప్పారు. మరో సహవాసీ లేచి నిలబడి, నిజం చెప్పాలంటే అంటూ, నేను నిన్నటి రోజు రాత్రి మంచి నిద్రే తీసాను. ఐతే ఎటొచ్చీ తనకూ బాబా ఆలింగనం ఇస్తారని లేచి నిలబడ్డానన్నాడు. అందరూ గలగలా నవ్వారు. బాబా కూడా నవ్వుతూ ఆతనికి ఆలింగనం ఇచ్చారు. హమీర్‌పూర్ నివాసి గయా ప్రసాద్, ఆతని కుమారుడు ఆదర్ష్ ఖరే తన గురించి ప్రస్తావిస్తూ, నిన్న రాత్రంతా బాబా గురించి ఆలోచిస్తుండటంతో తనకి కంటిమీద కునుకు లేకపోయిందన్నాడు. అంతక్రితం రోజున బాబాతో మాట్లాడుతూ తనకి మెహెరాజాద్‌లో కొన్నాళ్ళు బాబా సమక్షంలోఉండాలని వుందని తన మనస్సులోని మాటను చెప్పాడు. అందుకు బాబా నీవిక్కడ వుంటే నీ భార్యా పిల్లల్ని ఎవరు చూస్తారని ప్రశ్నించారు. ఏదిఏమైనప్పటికీ ఈ విషయం మరోమారు ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోమన్నారు బాబా. బాబా తనని అనుమతిస్తారో లేదోనని తను అనుకున్నట్లు మెహెరాబాద్‌లో ఉండగలనో లేదో అనే మీమాంశతో ఆదర్ష్ ఖరేకు నిద్ర పట్టలేదు. బాబా ఈ విషయాల్ని సహవాసీలందరి ఎదుట చెబుతూ, ఆదర్ష్ ఖరే 1955 ఫిబ్రవరి 15 నుండి ఒక ఏడాది బాబా సమక్షంలో వుండేందుకు అనుమతించారు. ఆతని తండ్రి గయా ప్రసాద్‌లాంటి వారు చాలా అరుదుగా వుంటారని, తన కొడుకుని తన ఆశ్రమంలో వుంచుతున్న గయా ప్రసాద్ ప్రేమపట్ల తనకెంతో ఆనందంగా వుందని బాబా అన్నారు. రాబోయే ఏడాదిపాటు తాను ఏకాంతవాసంలోకి అడుగిడుతున్నానని చెబుతూ ఆ సమయంలో తనతో ఎలాంటి ఉత్తరప్రత్యుత్తరాలు జరపవద్దని బాబా సహవాసీలందర్నీ ఆదేశించారు. ఆ తర్వాత అర్ధరాత్రి 12 గంటల సమయంలో బాబానామం 14, 28 సార్లు మాత్రం స్మరించేందుకు ఎంపిక చేసినవారిని ఉద్దేశించి మాట్లాడారు.

1955 ఫిబ్రవరి 15 నుండి సరిగ్గా ఒక ఏడాదిపాటు తంచనుగా నడిరాత్రి 12 గంటలకు ఒకరోజున 14 సార్లు, ఆ మర్నాడు 28సార్లు ఆ మాదిరిగా 14, 28సార్లు రోజు విడిచి రోజు నామజపం చేయాలని ఆదేశించారు. రోజుకు ఒక లక్షసార్లు బాబా నామం జపించడం చాలా సుళువైన విషయమే. కానీ నా నియమానుసారం రోజుకి 14 లేదా 28 సార్లు నియమనిబంధనలకు లోబడి నామజపం చేయడం, తిరిగి రోజు మొత్తంలో బాబా నామం పైకి ఉచ్చరించకుండా వుండటమనేది అంత సుళువైనది కాదని బాబా అన్నారు. బాబా నామాన్ని పగటిపూట మనస్సులో స్మరించుకోవచ్చు. కానీ సరైన సమయంలో 24 గంటలలో ఒక్కసారి మాత్రమే పైకి బిగ్గరగా ఉచ్చరించాలని అన్నారు. సహవాసీలలో ఒకరు లేచి, బాబా ఇదంతా నీ దయవుంటే ఏమాత్రం కష్టంకాదన్నాడు. ఇందుకు బాబా ఇలా అన్నారు. నా దయ, కృప అంటే మీకేమీ అర్థం కాలేదన్నారు. నా హృదయం పాషాణంలాంటిది. ఉక్కు కన్నా గట్టిగా వుంటుంది. ఐతే నన్ను ప్రేమించేవానినిబట్టి నా కృప అనేది ఆధారపడివుంటుంది. నా కృప పొందడానికి సిద్ధంగా వుండాలి. గట్టి కాంక్రీటు కప్పు కింద కూర్చుని సూర్యుని కిరణాలు మీ మీద పడాలంటే సాధ్యమా? సూర్యకిరణాలు మిమ్ముల్ని తాకాలంటే ముందుగా ఆ గది పైకప్పు తొలిగించాలి. ఒక్క విషయం గుర్తుంచుకోండి. మనస్సులో మీరు నా నామం ఎన్నిసార్లయినా జపించండి. ఫరావాలేదు. కానీ బాబా, బాబా అని మాత్రం అర్థరాత్రి నేను ముందుగా చెప్పిన నిర్ణీత సమయానికి మాత్రమే బిగ్గరగా పైకి పలకాలి. జీవిత సర్క్యులర్ 25లో నేను చెప్పిన విషయాలను మరచిపోవద్దు. సంపూర్ణ విధేయత చాలా కష్టం. అవతారుడిగా ఈ భూమ్మీద జన్మించడం సుళువేమో కానీ, మనస్సు, హృదయం, దేహం వీటినన్నింటినీ సంపూర్ణ విధేయతతో అర్పించడం అంత తేలికైన విషయం ఏమాత్రం కాదు. హాఫీజ్ ఏమని చెప్పాడో తెలుసా? గురువు ఏది చెబితే దాన్ని హృదయపూర్వకంగా అంగీకరించమని సలహా ఇచ్చాడు. నేను మీ ఇంటికి రేపు వస్తానని చెప్పి రాలేక పోతే,
తిరిగి ఆ మర్నాడు మరలా వస్తానని చెప్పి రాకపోయినా,
ఇలా వరుసగా నాలుగైదుసార్లు వరుసగా చెప్పి రాకపోయినా,
నీవు దాని గురించి ఏమీ పట్టించుకోవద్దు.
ఈ విషయంమై నీ గురువు గురించి నీ మనస్సులో లేశమాత్రం కూడా అనుమానం ఉంచుకోవద్దు. ఐతే మానవ మనస్సుని ఎవరు నమ్మగల్గుతారని హాఫీజు ఏమంటాడో పరిశీలించండని హాఫీజు మాటలు ఇలా ఉటంకించారు.
నీ గురువు మాటల్ని నీవు అర్థం చేసుకోలేకపోవడమే కాకుండా
నీ గురువుని అబద్దాలు ఆడొద్దని హెచ్చరించవద్దన్నాడు.
సద్గురువు ఏదైనా చెబితే, దాని అర్థం మీకు తెలియకపోవచ్చు. అర్థంకాకనూపోవచ్చు.

అంతమాత్రం చేత సద్గురువు అబద్ధాలు ఆడుతున్నాడని నీవెలా చెబుతావ్? సద్గురువు అబద్ధాలాడుతున్నాడని నీవంటే, నీవే అజ్ఞానంతో అసత్యం పలుకున్నావని అర్థం. సద్గురువు చెప్పింది నీకేమాత్రం అర్థంకాలేదని అన్నారు.
ఇక్కడన్నుంచి నేరుగా మీ మీ ఇళ్ళకు వెళ్ళండి. మీ దారిలో వచ్చే యాత్రా స్థలాలను చూడటానికని వెళ్ళకండి. నా దగ్గరకు రావడమనేదే చాలా కష్టం. నా కృప లేనిదే నా దగ్గరకు రాలేరు. కాబట్టి, నేరుగా మీ ఇళ్ళకు వెళ్ళండి. అలాకాకుండా, అటు ఇటు చూస్తూ, దారిలో తీర్థయాత్రలకో మరో పేరునో మీరెక్కడికయినా వెళితే, మీరు నా కోసం సంపూర్ణంగా నాకోసం ప్రత్యేకంగా వచ్చినట్లు కాదు. ఆ తర్వాత ఉదయం 8.45కి సహవాసీలనందరినీ మెహెరాబాద్ కొండపైకి తీసుకెళ్ళారు. అంతక్రితం మెహెరాబాద్‌కు వచ్చిన ఇతర సహవాసీల మాదిరిగానే వీరికి కూడా మెహెరాబాద్ కొండపై చూడవల్సిన ప్రదేశాలన్నీ చూపించారు. సహవాసీలతో బృందాలుగా బాబా ఫోటోలు తీయించుకున్నారు. ఆ తర్వాత దిగువ మెహెరాబాద్ ఉదయం 10 కల్లా చేరుకుని, సాయంత్రం 5 గంటల దాకా బాబా ప్రతి ఒక్కరికీ వ్యక్తిగతంగా ఇంటర్వ్యూలు ఇచ్చారు. అనంతరం ప్రేమికుల అవతార్ మెహెర్‌బాబా కీ జై జయజయధ్వానాల నడుమ బాబా కారులో మెహెరాజాద్‌కు వెళ్ళారు.
ఆ మర్నాడు ఉదయాన్నే నవంబరు 24న సహవాసీలు, మండలివారందరూ కలిసి మెహెరాజాద్‌కు వెళ్ళారు. మెహెరాజాద్‌కి చేరుకోగానే సహవాసీల ఆరోగ్యం గురించి వాకబు చేశారు. అప్పట్లో గాడ్గేమహారాజ్ అహ్మద్‌నగర్‌కు వచ్చారు. స్థానికంగా గల అక్బరు ప్రెస్‌లో ఆయన బస ఏర్పాటు చేశారు. మహారాష్ట్రలో గాడ్గే మహారాజ్‌ని చాలా గొప్పగా, గౌరవంగా స్థానిక ప్రజానీకం ఆరాధిస్తుంది. ఆ రోజు ఉదయం, సీనియర్ ఆదీ గాడ్గే మహారాజ్‌ని దర్శించుకుని మెహెరాజాద్‌లో బాబా దగ్గరకు వచ్చాడు. బాబాని నాసిక్‌కు రమ్మనమని గాడ్గే మహారాజ్ ఆహ్వానించాడని ఆదీ బాబాతో చెప్పాడు. మెహెర్‌బాబా సూర్య భగవానుని వంటివాడని గాడ్గే మహారాజ్ అన్నాడని చెప్పాడు. తానేమో ఒక పక్షి లాంటి వాడినన్నాడని కూడా ఆదీ బాబాతో చెప్పాడు. బాబా సాక్షాత్తూ ఈ యుగావతారుడు, సర్వజ్ఞుడు అని గాడ్గే మహారాజ్ అన్నాడని ఆదీ బాబాతో చెప్పాడు. ఐతే, బాబా తాను ఓ ఏడాది పాటు ఏకాంతవాసంలో వుంటుండటం వల్ల, తాను నాసిక్‌కు రాలేనని మహారాజ్‌తో చెప్పమని ఆదీతో అన్నారు. తాను ఏకాంతవాసంలో వున్నా, మహారాజ్ వచ్చి తనని దర్శించుకోవచ్చని అనుమతిస్తున్నట్లు బాబా చెప్పారు. సహవాసీలనందర్నీ మెహెరాజాద్ పరిసరాలన్నింటినీ బాబా దగ్గరుండి చూపించారు. ఆ తర్వాత దగ్గర్లోనే వున్న ఏకాంతవాస కొండపైకి తీసుకెళ్ళారు. ఈ సమయంలోనే మద్రాసులో ఒక మస్తు ఇచ్చిన ఏడు మామిడి చెట్లను బాబా సహవాసీలకు చూపించారు. మస్తులను తానెంతో ఇష్టపడతానని అన్నారు.

వారు భగవదోన్మత్తులన్నారు. వారిఎడల తన ప్రేమ ఎలాంటిదో చెబుతూ, చంటి బిడ్డల ఎడల ఒక తల్లికి వుండే ప్రేమలాంటిదన్నారు. పిల్లల మలమూత్రాదుల్ని శుభ్రం చేయడానికి తల్లి ఎలా ఇబ్బంది పడదో తానకు మస్తుల ఎడల ఆ మాదిరి ప్రేమ వుందన్నారు. అనంతరం అందరూ మెహెరాబాద్‌కు తిరిగి వెళ్ళారు. మధ్యాహ్నానికి బాబా మెహెరాబాద్‌కి వచ్చారు. సహవాసీల కోసం కవ్వాలీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 2.30కి ఈ కార్యక్రమం ప్రారంభమైంది. సుమారు మూడున్నర గంటలు కవ్వాలీ కొనసాగింది. బాబా చాలా ఆనందంగా వున్నారు. మధ్యమధ్యలో ఘజల్సు అర్థాన్ని విడమర్చి చెప్పారు. ఆ వాతావరణమంతా భగవత్ మత్తులో వుంది. సహవాసీలందరూ అన్నీ మరచిపోయి అవతారుడినే తదేకంగా దర్శించుకుంటున్నారు. అవతారుని కళ్ళ నుండి ప్రసరిస్తున్న దివ్యకాంతి, ప్రేమికుల హృదయాలను నేరుగా తాకుతోంది. ప్రతి ఒక్కరూ ఆనందడోలికలలో తులతూగుతున్నారు. అవతారుని దైవీ ప్రేమ వర్షంలో పూర్తిగా తడిసిపోతున్నారు. సాయంత్రం 6.30కి కవ్వాలీ కార్యక్రమం ముగిసింది. ప్రేమికులు వేసిన తడి పూలహారాలతో బాబావారి కోటు తడిసిపోయింది. బాబా తన కోటును మార్చుకున్నారు. ఏరుచ్ తీసుకొచ్చిన మరో కోటును ధరించారు. ఆనాటి వాతావరణం గంభీరంగా వుంది. ప్రతివారి హృదయం నిండా అవతారుడి నిండి వున్నాడు. ఆ రోజుతో సహవాస్ ముగిసింది. అనంతరం, బాబా నెమ్మదిగా వెళ్ళి కారులో కూర్చున్నారు. సహవాసీల హృదయాలు బరువెక్కాయి. వారి కళ్ళలో నీళ్ళు సుడులు తిరిగాయి. అవతార్ మెహెర్‌బాబాకి జై అని జయజయధ్వానాల నడుమ బాబావారి కారు మెహెరాజాద్‌కు పయనమైంది. సహవాసీలు అహ్మద్‌నగర్ దాకా వెళ్ళేందుకు మండలివారు బస్సు ఏర్పాటు చేశారు. గత ఐదురోజులుగా బాబావారి ప్రేమలో ఓలలాడిన సహవాసీలందరూ, చెమర్చిన కళ్ళతో, బరువైన హృదయాలతో, మనస్సునిండా అవతారుడిని నింపుకుని స్వగ్రామాలకు పయనమయ్యారు. "నవ్వుతూ హాయిగా, ప్రశాంతంగా నా ప్రేమను మీతో మీ ఇళ్ళకు తీసుకెళ్ళండి. నేను మీతో ఎల్లవేళలా వున్నాను. మీ ప్రయాణంలో అలాగే మీరింటికి వెళ్ళాక, నేను మీతోనే వున్నానని భావించండి. ప్రేమమయ జీవితం గడపండి. ఆ ప్రేమలోనే కడదాకా నా కోసం పరితపిస్తూ జీవించండి", అని బాబా తన టైపు చేసిన సందేశాన్ని మెహెరాజాద్ నుండి మెహెరాబాద్‌కు సహవాసీల కోసం, మండలివాసి ఏరుచ్‌తో ప్రత్యేకంగా పంపారు.

***

హిందీ సహవాస్ శీర్షిక ఇంతటితో సమాప్తం. వచ్చే సంచిక నుండి మరాఠీ సహవాస్ వివరాలు తెలుసుకుందాం. 1955 నవంబరులో నెల రోజులపాటు మెహెర్‌బాబా నిర్వహించిన ప్రాంతీయ సహవాస్‌లలో మరాఠీ సహవాస్ కడపటిది. ఈ శీర్షికపై మీ అభిప్రాయాలు malladisukku@gmail.com **పంపగలరు. ఫోన్..995 955 3218.**



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్,
వాల్యూం-3 (1925-29) - *తెలుగుసేత: మల్లాది రామారావ్,*
న్యూఢిల్లీ

***(గత సంచిక తరువాయి)***

తమ సీటులో కూర్చొంటూనే బాబావారు రుసరుసలాడారు.
బాబావారి కోపం చూసి మన మండలివారు కొంచెం జంకారు.
ఏమి జరిగిందబ్బా! ప్రభువుకి కోపం వచ్చింది. మనం ఏమీ తప్పుచేయలేదు కదా అనుకొన్నారు. ఏమయింది బాబా అని వారు ప్రభుని అడగలేదు ఇదిగో ఫలానా కారణం వల్ల నాకు కోపం వచ్చింది అని మెహెరు ప్రభువు చెప్పలేదు. బస్సు కదిలింది.
ఓ మైలు దూరం వెళ్ళిందో లేదో రెండు టయిర్లకి పంచర్లు పడింది.
రెండూ సరిక్రొత్త టయిర్లు. రోడ్డు బాగుంది. పంచరుపడే అవకాశం లేదు.
అయినా పంచరు పడింది. మన డ్రైవరు గారి గుండె గుభేలు మంది.
బాబా వారెవరో తెలియకపోయినా బాబావారొక అవతార పురుషుడని విన్నాడు.
సద్గురువుకి కోపం వస్తే? అమ్మో, ఆ మాట తెలుసుకోవడానికే భయం వేసింది.
అదిరే గుండెతో, వణికే చేతులతో, భగవన్నామం చేస్తూ, టయిర్లు మార్చాడు.
బాగా చీకటి పడే వరకు బస్సు నడిపాడు.
మరీ రాత్రి ప్రయాణం వద్దు అనడంతో ఓ చిన్న ఊరు కనిపిస్తే, అక్కడ బస్సు ఆపాడు.
అందరూ నిద్రకి జారుకున్నారు. తెల్లవారుతూనే దుజ్‌దాబ్ దారిపట్టారు.
కొంత దూరం పోయేసరికి రేడియేటరు వేడి ఎక్కింది. పొగలు కక్కింది.
సలసల మరుగుతున్న నీళ్ళు బయటకి వస్తున్నాయి. వెంటనే బస్సు ఆపాడు.
బానెట్ ఎత్తి చూశాడు. ఏమీ కనపడలేదు. మరి రేడియేటర్ ఎందుకు వేడి ఎక్కినట్లు!
బుర్ర గోక్కున్నాడు. అర్థం కాలేదు. సరే, ఏదో అయింది. అన్నీ మనకి అర్థం కావాలేమిటి అనుకొంటూ, చన్నీళ్ళు పోశాడు రేడియేటరులో. కాస్తంత శాంతించింది.
హమ్మయ్య ఇహ కదలవచ్చు అని అనుకొంటుంటే రేడియేటరు మళ్ళీ వేడి ఎక్కింది.
ఇప్పుడు ఏమయింది. ఎన్ని తిప్పలు తెస్తున్నావయ్యా అల్లా అనుకొంటూ,
మళ్ళీ ఇంజన్ అంతా జాగ్రత్తగా చూశాడు. రేడియేటర్‌కి ఏమయినా అయిందేమో?
దాన్ని క్షుణ్ణంగా పరీక్షించాడు. శుభ్రంగా వుంది.
అయినా ఎందుకయినా మంచిది అని రేడియేటరుకి క్రింది భాగం చూశాడు.

చిన్న పగులు కనిపించింది. నిర్మానుష్యమైన రోడ్డు మీద బస్సు ఆగింది.
ఫాహ్రెజ్ అన్న ఊరు చేరితే కానీ రేడియేటరు రిపేరు కుదరదు.
అక్కడికి వెళ్ళే సరికి చీకటి పడుతుంది. మరి అంతసేపు బస్సు నడుస్తుందా?
రేడియేటరు నుంచి నీళ్ళు కారుతుంటే బస్సుని నడపడం మంచిది కాదు కదా.
అల్లా! ఎన్ని చిక్కులు తెచ్చావయ్యా అంటూ రేడియేటరు పగులుని ఏదో రకంగా పూడిస్తే ఫాహ్రెజ్‌కి వెళ్ళవచ్చనుకొన్నాడు. గుడ్డు తెల్లసొనతో పగులు పూడ్చవచ్చనిపించింది. వెంటనే రావ్ సాహెబ్‌ని అడిగితే గుడ్డు ఇచ్చాడు.
తెల్ల సొన తీసి పగుల్లో పోశాడు. నీళ్ళు కారటం ఆగింది. బ్రతుకు జీవుడా అనుకొంటూ స్టీరింగ్ పుచ్చుకొన్నాడు మన హాఫీజ్‌గారు. అల్లా నామం చెప్పుకొంటూ బస్సు నడిపాడు.
ఫాహ్రెబ్ చేరేసరికి బాగా ప్రొద్దుపోయింది. ఉదయాన్నే బస్సు బయలుదేరింది.
కాస్తంత దూరం పోయేసరికి రేడియేటరు నుంచి పొగలు రాసాగాయి.
మన డ్రైవరు గారికి కాళ్ళు, చేతులు వణికాయి.
మహాప్రభో! నేనేం చేశానయ్యా! నన్ను ఇన్ని పరీక్షలు పెడుతున్నావని వాపోయాడు.
ఇప్పుడు ఏం చేయాలి? బుర్రకి ఎంత పనిచెప్పినా, పాడు బుర్ర పనిచేయనని మొరాయించింది. గుండె బేజారెత్తింది. కష్టాల్లో వున్నప్పుడే కదా దేముడు గుర్తుకు వచ్చేది ఎవరికయినా. పాపం ఆ దేవుడికి వేరే ఏ పనీ లేదు.
కష్టాల్లో వున్నవాళ్ళు పిలిస్తే వెళ్ళడం ఓదార్చడం, తరుణోపాయం చెప్పడం, ఇంతే దేముడి పని. దేశమేదయినా, భాష ఏదయినా మనుష్యుల తత్వం ఒక్కటే.
కష్టాల కడలిలో చిక్కుకొనే వరకూ అహంకారం, అతిశయం, ఎదురు దెబ్బలు తగలగానే, బేరుమనడం, దయగల తండ్రి గట్టెక్కించమని ఆర్తనాదం. ఇది సర్వ సహజం.
మన డ్రైవరు హాఫీజ్‌జీ కూడా మన వంటి వాడే కదా.
నిరాశ నిస్పృహ కప్పేశాయి అతన్ని. దిక్కులేనివాడికి దేముడే దిక్కు కాబట్టి నాకు దారి చూపవయ్యా అల్లా అంటూ ప్రార్థించాడు. మనలాగే అతనికీ ఎన్నో నమ్మకాలున్నాయి.
అవి గుర్తుకువచ్చాయి, వణికి పోయాడు. ఇంతలో రావ్‌సాహెబ్ వచ్చాడు.
ఏమయింది డ్రైవరు బాబూ అంటూ. ఏమయింది ఏమిటి? చాలా పెద్ద తప్పుచేశాను.
లెంపలు వేసుకొంటున్నాను. మళ్ళా ఇలా చేయను అన్నాడు.

**రావ్‌సాహెబ్:** ఇంతకీ ఏమయిందో చెప్పు!

**డ్రైవర్:** ఏమయింది అంటారేమిటి. చాలా పెద్ద తప్పుచేశాను.
మీ గురువుగారికి ఇచ్చిన మాట తప్పాను.

**రావ్‌సాహెబ్:** ఏంచేశావు?

**డ్రైవరు:** కక్కుర్తి పడ్డాను. బుద్ధి గడ్డి తిని తప్పుచేశాను.

**రావ్‌సాహెబ్:** ఇంతకీ ఏం చేశావో చెప్పు!

**డ్రైవర్:** చెప్పానుగా సారు! కక్కుర్తి పడ్డానని. బామ్ నుంచి బయలుదేరే ముందు ఏం చెప్పారు మీరు. నీ మూటలు బస్సు పైకిఎక్కించకు అన్నారు. మరి నేనేం చేశాను. రెండు బస్తాలు బాదం పప్పు బస్సు ఎక్కించాను. ఇది తప్పు కదా! అందుకనే నాకు భలే శిక్ష పడింది. నాకు ఎప్పుడూ ఇలా కాలేదు.
ఇలా టయిర్లకి పంచర్లు పడటం, రేడియేటర్‌కి చిల్లు పడటం అంతా నా స్వయంకృతం.
మీ గురువుగారికి ఇచ్చిన మాట తప్పాను. ఇప్పుడేమి చేయమంటారు.
తప్పయింది అని లెంపలేసుకొంటే మీ గురువు గారు క్షమిస్తారా?
అయినా ఏ మోహం పెట్టుకొని అడగమంటారు క్షమాభిక్ష.
నేను చేసింది చిన్న తప్పా ఏమన్నానా. నా మూర్ఖత్వానికి ఇది పరాకాష్ట.
మీ గురువు గారి ముందుకి వెళ్ళాలంటే సిగ్గు వేస్తోంది.
మీరే ఏలాగో ఆయనకి చెప్పండి. నాకు క్షమాభిక్ష ప్రసాదించేలా చూడండి.
**రావ్‌సాహెబ్:** ఇదా నువ్వుచేసిన నిర్వాకం?
నీకు ముందే చెప్పాను మెహెర్‌బాబాకి మాటిచ్చి తప్పితే దురదృష్టం వెంటాడుతుందని హెచ్చరించాను. అయినా నా మాట పెడచెవిని పెట్టావు. అనుభవించావు.
సరే! ఇప్పుడేం చేస్తాం! మా మెహెర్ ప్రభువు దగ్గరకి తీసుకువెడ్తాను.
నిన్ను క్షమిచమని ప్రార్థిస్తాను.
రావ్‌సాహెబ్ మాటలు వింటుంటే హాఫీజ్‌జీ కి ప్రాణం లేచివచ్చింది.
గండం గడుస్తుందిలే అన్న నమ్మకం కుదిరింది. రావ్‌సాహెబ్,
హాఫీజ్‌ను ప్రభువు దగ్గరకి తీసుకువెళ్ళాడు. దయామయుడు కరుణించాడు.
పెద్దలమాటల్ని పెడచెవిన పెట్టకు. మాట తప్పకు అని హితవు చెప్పారు.
"బస్సుని వెనక్కి త్రిప్పు బామ్ వెళ్ళి ఇంకో బస్సు తీసుకురా, అన్నారు.
మళ్ళా అంతదూరం ఈ బస్సు నడుస్తుందా, మన డ్రైవరు గారికి నమ్మకం లేదు.
ఏమో మళ్ళా మధ్యలో ఆగిపోతే అనవసరంగా కొత్త కష్టం తెచ్చుకున్నట్లు కదా అనుకొన్నాడు.
తన ధర్మసందేహాన్ని ప్రభువుకి విన్నవించాడు. ప్రభువు చిరునవ్వు నవ్వారు.
నీకెందుకు చింత. నీ బస్సుని జాగ్రత్తగా బామ్ చేర్చే పూచి నాది అన్నారు.
ఈ బస్సు ఇచ్చేసి, ఇంకో బస్సు తీసుకురా అన్నారు.
హాఫీజ్‌తో రావ్‌సాహెబ్‌నీ బామ్‌కి పంపారు.
కొత్త పరిష్యన్ కుర్రాడ్ని ఇంటికి దగ్గర దింపిరమ్మన్నారు.
బాబావారు చెప్పినట్లే హాఫీజ్‌జీ చేశాడు. రావ్‌సాహెబ్ కూడా బాబా చెప్పినట్లే చేశాడు.
కొత్త పరిష్యన్ కుర్రాడ్ని ఇంటి దగ్గర దింపాడు.
ఇంతలో కొత్త బస్సు కుదిర్చాడు హాఫీజ్‌జీ. నాకీ అనుభవం చాలు జీవితకాలం గుర్తుంటుంది అనుకొన్నాడు. ఫాగ్రేజ్‌కి వెళ్ళాలా వద్దా అని కాసేపు తర్జన భర్జన

పడ్డాడు. వెనక్కి వెళ్ళాలనిపించలేదు. అలసి సొలసిన ప్రాణం
కాస్తంత విశ్రాంతి కోరింది. ఇంకో డ్రైవరుని కుదిర్చాడు.
బాబావారు చెప్పినట్లు బస్సు నడుపు అని హితవాక్యం చెప్పి పంపాడు.
అతగాడు సరేనంటూ రావ్‌సాహెబ్‌ని ఎక్కించుకొని ఫాగ్రేజ్ దారిపట్టాడు.
అక్కడికి చేరుతూనే బాబావారికి తన మిత్రుడి సంగతి చెప్పాడు.
బాబావారు చిరునవ్వు నవ్వారు.
నవంబరు నాలుగున డుజ్‌దాబ్‌కి బయలుదేరారు.
చూశారా పాఠకమహాశయా! ఒక చిన్న వ్యక్తి కళ్ళు తెరిపించడానికి కరుణామూర్తి
ఎంత కష్టం నెత్తిన వేసుకొన్నారో! రెండు రోజులు ఓ కుగ్రామంలో గడిపారు.
అది ఎడారి మార్గం. తినడానికి అంతగా ఏమీ దొరకదక్కడ.
ఆ ప్రాంతం దొంగలకి పెట్టింది పేరు. ఇన్ని కష్టాలు ఎందుకు భరించారు అంటే,
బాబావారెప్పుడూ ఇంతే. ఇదే మెహెరుని ప్రత్యేకత.
మండలివారికి తెలిసిన జ్ఞానామృతం ఇది.
ఏ జన్మలోనో ఏదో కొంత పుణ్యం చేసుకొంటే, మెహెరుని దర్శనం లభించింది హాఫీజ్‌కి.
ప్రభువు గుణపాఠం చెప్తూనే ఆశీస్సులు అందించారు.
ఫాగ్రేజ్ గ్రామ పెద్ద కూడా అదృష్టవంతుడే అనాలి.
ఎందుకంటే అతడ్ని బాబావారి దివ్య సుందర రూపం ఆకర్షించింది.
మెహెరుని వదనం అపురూపమైన కాంతిని వెదజల్లుతోంది.
రాజుల్నీ రారాజుల్నీ దర్శించాను. ఋషులని సందర్శించాను.
కానీ ఎవరిలోను ఇంత దివ్యకాంతి కనబడలేదని ఘంటాపదంగా చెప్పాడు.
బాబావారికి దారి చూపడానికి ముగ్గుర్ని వెంట పంపాడు.
ఎడారి దారి. అనవసరంగా కష్టపడ్డారన్నాడు. అంతా ఇసుకదారి.
ఎడారిలో ఇసుక కాక ఇంకేముంటుంది కనుక.
బస్సు ఆప సోపాలు పడుతూ నెమ్మదిగా కదిలింది. బస్సునిండా బోల్డన్ని వస్తువులు.
ఆ బరువుకి ఒక్కోసారి చక్రాలు ఇసుకలో కూరుకుపోయేవి.
మండలివారు చేయిపడితే బస్సు కదిలేది. ఇలా ఒకసారా, రెండుసార్లా,
ఎన్నోసార్లు చక్రాలు కూరుకుపోవడం, మండలివారు బస్సుదిగి, త్రోయడం జరిగింది.
మరి దీనితో గంటకి నాలుగు మైళ్ళకి మించి వెళ్ళలేకపోయారు.
ఏలాగొలాగ ఎడారి దాటారు. అప్పుడు ఎదరయింది అసలైన కష్టం.
ఎందుకంటే ఇహపై ప్రయాణం ఎత్తైన కొండల్లో.
రెప్పపాటు కాలంలో ఎన్నో మలుపులు కన్పిస్తున్నాయి. తిరుపతి పాతఘాట్ రోడ్డులోలాగ.
ఒక్కోసారి బస్సు మొరాయిస్తోంది. ఈ కొండ ఎక్కడం నావల్ల కాదంటోంది.

అందరితోపాటు బాబావారు కూడా చేయివేస్తేనే కదుల్తోంది.
మొత్తానికి ఎలాగున అయితే, నవంబరు 5వ తేదీ అర్ధరాత్రికి డుజ్‌దాబ్ పట్టణం చేరారు. అలసిసొలసి పోయారు అందరూ.
ఈ కష్టాలు చూస్తుంటే అనిపిస్తోంది, వీటి సృష్టికర్త కూడా ప్రభువే కదానని.
అందుకనే కవి అంటాడు కదా, అంతా పరబ్రహ్మ లీల.
మానవాళికీ వుంది ఓ పాత్ర ఆ లీలలో. కానీ ఆ సంగతి తెలియదు మనికి.
ఎంతయినా మనుష్యులం కదా మనం అని.
అవతారుని విశ్వ కార్యక్రమం గురించి మరో కవివాక్కు వినండి.
"బహు దొడ్డది అవతారుని కార్యక్రమం. అయినా ఎదురవుతాయి అడ్డంకులు.
అవీ అవసరమైన ఉపద్రవమే సుమా! ఇంకో మహాకవి అన్నాడు.
సరే ఇంతకీ ఇండియాకి తిరిగి వెళ్ళాలంటే మరో దారిలేదా?
హాయిగా ఖుర్రం షహేర్‌కి వాపసు వెళ్ళి అక్కడ ఓడ ఎక్కితే ముంబాయిలో దిగవచ్చు కదా! ఈ ఎడారిదారిన ఒళ్ళు హూనం చేసుకోవాలా?
ఇవన్నీ శేష ప్రశ్నలు. ఎందుకని అంటే, ఈ ప్రశ్నలు అడిగేదెవరని మన మండలివారికి.
తెలిసినదల్లా బాబావారి వెంట నడవటమే. ఎటువెళ్ళమంటే, అటు వెళ్ళటమే.
ఇది మంచి అలవాటేనా అని అడగకండి.
వారు ప్రభువు పంచన చేరింది భోగభాగ్యాలు కోరికాదు.
యుగావతారుని సేవించి తరించాలన్న తపన వారిని ఇంతదూరం తీసుకువచ్చింది.
ఈ తపన తిప్పలు కూడా తెచ్చింది అనుకోండి. అది వేరే విషయం.
ఇప్పుడు ఈ డుజ్‌దాబ్ యాత్ర తీసుకోండి. అష్టకష్టాలు పడ్డారు.
ఒళ్ళు హూనమయింది. ఓ ముగ్గురికి సుస్తి చేసింది.
కష్టమయినా ఇష్టపడి వచ్చాం కదా అన్నారు మండలివారు. ఇదీ వారి ప్రత్యేకత!
ఇంకా రాదేమి డుజ్‌దాబ్ అనుకొంటుంటే చీకటి పడింది.
దారి తప్పానా అన్న ధర్మసందేహంలో పడ్డాడు డ్రైవరు.
ఇంక ముందుకు వద్దు సార్. ఇక్కడ ఆగిపోయి, ఉదయాన్నే వెడదాము, అన్నాడు.
బాబావారు అతన్ని గాభరాపడవద్దన్నారు. సరైన దారిలోకి వెడుతున్నాం అన్నారు.
నేచెప్పినట్లు పోనీ బస్సుని అన్నారు. అలాగే సార్ అన్నాడు డ్రైవరు.
కానీ కాస్తంత దూరం వెళ్ళాక మళ్ళీ అనుమానం పట్టుకొంది.
ఈ పెద్దాయన్ని నమ్ముకొంటే, నా గతి ఏమవుతుందో అని భయపడ్డాడు.
అంతే! బస్సు ఆపాడు, ఇహ ముందుకి వెళ్ళేది లేదని నిర్మొహమాటంగా చెప్పాడు.
మండలివారు ఎంతగానో నచ్చచెప్పారు. అతగాడు వినిపించుకోలేదు.
పైపెచ్చు ఏమన్నాడు అంటే, మీరేమి, ఏమయినా చెప్తారు.

ఏదైనా ప్రమాదం జరిగితే నన్ను తప్పుపడ్తారు అందరూ అన్నాడు.
ఇహ లాభం లేదని బాబావారు, మండలివారు బస్సు దిగారు.
నడిచి పోదామా, ఇంకో బస్సు కోసం ఎదురు చూద్దామా అనుకొంటుంటే ఏమను కొన్నాడో ఏమో, బస్సు డ్రైవరుకి మనస్సు మారింది.
బాబావారిని బస్సు ఎక్కమని అడిగాడు.
నే తీసుకు వెడ్తాను మీరు చెప్పినట్లే అన్నాడు.
దారిలో ఏ ఇబ్బంది వచ్చినా, ప్రమాదం జరిగినా నన్ను తప్పుపట్టకూడదన్నాడు.
మీరు నడపమన్నారు కాబట్టి బస్సుని పోనిస్తున్నాను.
నాకేమీ బాధ్యత లేదన్నాడు. బాబావారు సరే, అలాగే అన్నారు.
సాక్షాత్తూ భగవంతుడే నడిపిస్తుంటే నీకేమయిందని అనుకొన్నారు మన మండలివారు.
బస్సు కదిలింది. లైట్లు కనిపించాయి.
ఏ ఊరో ఇది అని అనుకొంటుంటే, దుజ్‌దాబ్ బోర్డు కనిపించింది.
డ్రైవర్ తన కళ్ళని తానే నమ్మలేకపోయాడు.
అతగాడి అంచనా ప్రకారం, దుజ్‌దాబ్ దగ్గరేమీ లేదు.
చాలా గంటలు పడ్తుంది అక్కడికి వెళ్ళడానికి.
అవతారుడు వెంట వుంటే దగ్గరి ఊరు దూరం అవుతుంది.
దూరం ఊరు దగ్గర అవుతుంది. పాపం మన డ్రైవరు మహాశయునికి తెలియదు ఈ పరమ రహస్యం. ఆ రహస్యం తెలిసిన మండలివారు ముసిముసి నవ్వులు నవ్వారు.
అతడాడికి ఏమీ అర్థంకాక బుర్ర గోకున్నాడు.
అందరూ నిద్ర కొరిగారు. బాగా నిద్ర పట్టింది. ఒక్క ఛగన్ తప్ప అందరూ పెందరాళే లేచారు. ఛగన్‌కి బాగా ప్రొద్దు ఎక్కినా మెళ్ళుకువ రాలేదు.
బాబావారు చివాట్లు పెట్టారు. ఏది చేయమని చెప్పినా చేయవు, ఏమయింది నీకు అని నిలదీశారు. అందరికీ అక్షింతలు వేశారు.
తాము అడిగిన ప్రకారంగా మీరు చేయటం లేదన్నారు. నేనంటే లక్ష్యం లేదన్నారు.
ఐదింటికే మిమ్మల్ని లేపుతున్నా ముసుగు తీయటం లేదన్నారు.
ఎవరూ పెదవి విప్పలేదు. ప్రభువుకి కోపం వచ్చింది. తప్పు జరిగింది ఎక్కడో అనుకొన్నారు.
ఇంతలో బాబావారి దృష్టి బువాసాహెబ్‌పై పడింది.
అతగాడికీ నాలుగు అక్షింతలు పడ్డాయి. అటు ఛగన్‌గారికీ, ఇటు బువాసాహెబ్‌గారికీ నోట మాటరాలేదు. నలుగురి ముందూ అవమానమా?
ఉక్రోషంతో ఊగిపోయారు. బుంగమూతి పెట్టారు.
మధ్యాహ్న భోజన సమయంలో వాళ్ళిద్దరూ బుసబుసమంటూనే కనిపించారు.
బాబావారు ఛగన్‌ని బుజ్జగించారు. అంత కోపం దేనికోయి అన్నారు.

నువ్వు నాతో వుంటున్నది ఎందుకో తెలుసా అని అడిగారు.
నువ్వు నా సేవ చేస్తావా?
నేను నీ సేవ చేయాలా అని అడిగారు.
బాబావారి ప్రతిమాట గుండెల్లో సూదులు పెట్టి పొడిచినట్లున్నాయి.
కర్తవ్యాన్ని బోధిస్తున్నాయి. అయినా సరే ఏమో ఎందుకో ఛగన్ గారు తమ పట్టు వదల్లేదు. సరికదా ఎంగిలి పడలేదు.
భోజనం చేయకపోతే ఒంటికి మంచిది కాదంటూ ఆటపట్టించారు.
సరే, ప్రస్తుతానికి టీ త్రాగు అన్నారు.
తమ ప్రక్కనే కూర్చోబెట్టుకొని, బుజ్జగిస్తూ, టీ త్రాగించారు.
దేముడే దగ్గరకి తీసుకొని లాలిస్తుంటే, ఎవరికైనా కోపం ఎంతసేపుంటుంది.
అదే జరిగింది ఛగన్ గారి విషయంలో కూడా.
కొండ దిగాడు మనుషుల్లో పడ్డాడు.
పప్పు, అన్నం కలిపి మనం చేసే కట్టెపొంగలి పార్శీలకి కూడా ఇష్టమే.
ధాన్‌పక్ అంటారు ఆ వంటకాన్ని వాళ్ళు.
బాబావారు చెపితే మాసాజీ తయారు చేశాడు.
అందరికీ బాబావారే స్వయంగా వడ్డించారు.
అకారణంగా ప్రభు ఏపనీ చేయరు.
మరి కట్టె పొంగలిని మండలివారికి స్వయంగా పెట్టడానికి కూడా ఏదైనా కారణం వుందా? ఒకటి కాదు, రెండు కారణాలున్నామని మెహెరుడే స్వయంగా చెప్పాడు.
కట్టెపొంగలి ఒంటికి మంచిది.
మీ పొట్ట శుభ్రపడుతుంది.
ఇదే మొదటి కారణం. పోతే రెండవ కారణం లోకహితం.
పరిష్యా ప్రజల పాపాలు తుడిచిపెట్టడం. ఏ అవతార కాలంలోను ఏ దేశ ప్రజలు ఇంతటి అదృష్టానికి నోచుకోలేదు. ఈ మాటని బాబావారే స్వయంగా చెప్పారు.
మనవాళ్ళు ఆధ్యాత్మికోన్నతి కోసం చేశారీ విధంగా.
పరిష్యా వచ్చినప్పటి నుంచీ అంటున్నారు – తామీ దేశ ప్రజలని సన్మార్గంలో పడేస్తామని.
ఇప్పుడు అన్న ప్రకారంగా చేసి చూపించారు.
ఏ సాధు మహాత్ముడు ఏ సద్గురువు ఇలా చేయలేదు ఎప్పుడూ.
డుజ్‌దాబ్ ప్రజలు ఎంతో పుణ్యం చేసుకొన్నారు.
వీరి పేరు చెప్పి పరిష్యావాసులు పునీతులయ్యారు.

**(సశేషం)**

# యాప్రాల్‌లో ఏకాహం

2016 ఫిబ్రవరి 14, రెండవ ఆదివారం ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5 వరకూ ప్లాట్ నెం.32, గోదావరి గార్డెన్స్, బాబాస్ హౌస్, యాప్రాల్, సికింద్రాబాద్ -500 087, (ఫోన్- 99595-53218, 040-655 3218) అవతారుని ఏకాహం ఏర్పాటు చేయడమైంది.

బాబా ప్రేమికులందరూ వీలుచూసుకుని ఈ ఏకనామంలో పాల్గొనవల్సిందిగా శ్రీ మల్లాది కృష్ణానంద్ కోరుతున్నారు.

యాప్రాల్ చేరుటకు సికింద్రాబాద్‌లో వున్న పాస్‌పోర్టు ఆఫీసు నుండి సిటీ బస్సు నంబరు 24, 24బి (యాప్రాల్‌లోని వాటర్ ట్యాంక్ స్టేజి, ఆంధ్రా బ్యాంక్ ఎదుట) ప్రతి ఐదు నిముషాలకు వుంది.

కాగా, సొంత వాహనాలలో వచ్చేవారు తిరుమలగిరి జంక్షన్ నుంచి యాప్రాల్ వాటర్ ట్యాంక్ స్టేజి, ఆంధ్రా బ్యాంక్ దగ్గర నుండి అర కిలోమీటరు దూరంలో గోదావరి గార్డెన్సు, ప్లాట్ నంబరు 32 ఉంది. **ఏకనామంలో కొన్ని క్షణాలైనా పాల్గొనాలనుకోవడం అవతారుడు కల్పించిన ఒక మహత్తర అవకాశంగా భావించాలని, వీలుచూసుకుని బాబా ప్రేమికులందూ తప్పక హాజరుకావల్సిందిగా ( శీ మల్లాది కోరుతున్నారు.**

# శ్రీ మందా శంకరరెడ్డి (82)



బాబా ప్రేమికులు మెపెతీర్ సుధాకర్, మచిలీపట్నం (9030833930) గారి తండ్రి శ్రీ మందా శంకరరెడ్డి (82) 2015 డిశంబరు 3న బాబా నామస్మరణతో అవతారునిలో ఐక్యమయ్యారని స్థానిక బాబా ప్రేమికులు తెలిపారు. బాబా ఇచ్చ ప్రకారం, బాబా ప్రేమికులు అవతారుని ప్రార్ధనలు చేస్తుండగా అంత్యక్రియలు నిర్వహించినట్లు స్థానిక బాబా ప్రేమికులు తెలిపారు. శ్రీ శంకరరెడ్డి గారు మండల విద్యాశాఖాధికారిగా పనిచేసి రిటైరయ్యారు. నిరంతరం బాబా నామస్మరణ చేసుకున్న ధన్యులు.

# శివనాగేశ్వరి క్రొత్త పుస్తకం

శ్రీమతి మొటుమర్రి శివనాగేశ్వర్ ప్రసాద్ రాసిన మెహెర్ ప్రభువుకు హృదయాంజలి పుస్తకాన్ని బాబా ట్రస్టు చైర్మన్ శ్రీ శ్రీధర్ కేల్కర్ 2015 నవంబరు 12న మెహెరాబాద్‌లో విడుదల చేశారు. మెహెరాబాద్‌లో వారు క్రొత్తగా కట్టుకున్న గృహాన్ని డిశంబరు 12న గృహ ప్రవేశం కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు, ఆమె ఇటీవల తన 67వ జన్మదినోత్సవాన్ని బాబా సన్నిధిలో జరుపుకున్నట్లు తెలిపారు.

## గాజువాక బాబా సెంటర్

అవతార్ మెహెర్‌బాబా గాజువాక సెంటర్ 9వ వార్షికోత్సవం 10.01.2016, ఆదివారం ఉ. 7 గం.ల నుండి మధ్యాహ్నం 1.30 వరకు జరుపుతున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సైరస్ కంబాట, ముంబాయి ముఖ్య అతిధిగా విచ్చేస్తున్నారని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ 970 10 265 27ను సంప్రదించవల్సిందిగా కోరారు.

## వివాహం

శ్రీమతి వై. మాలతి, శ్రీ నగేష్ గార్ల కుమార్తె సౌ॥ మెహెర్ శృతి వివాహం చి॥ సౌరభ్‌తో 30 డిశంబర్ 2015న ఉ. 10.59 నిముషాలకు వాసవీ కళ్యాణ మండపం, లక్డీకాపూల్, ఖైరతాబాద్, హైదరాబాద్‌లో వివాహం జరుపుతున్నట్లు ఆహ్వానం పంపారు. ఈ సందర్భంగా ఉ. 8.30 బాబా ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## వివాహం

శ్రీమతి దశిక నిర్మల, శ్రీ దశిక ప్రసాదరావు గార్ల మనుమడు చి. సాంబశివ ప్రసాద్ వివాహం చిలసౌ అభిజ్ఞతో సంధ్య కన్వెషన్ సెంటర్, గచ్చిబౌలి, హైదరాబాద్‌లో 24.12.2015 గురువారం రాత్రి 7 గంటలకు జరుపుతున్నట్లు వారి తల్లితండ్రులు శ్రీమతి మెహెరా ప్రియ, శ్రీ రాజగోపాల్ తెలిపారు. బాబా ప్రేమికులందరూ తప్పక విచ్చేసి వధూవరులను ఆశీర్వదించాలని కోరారు.

## వరుడు కావలెను

ఖైసా బాలాజీసింగ్ (97047 53554) గారి రెండవ కుమార్తె కుమారి ధనలక్ష్మీ బాయి, వయస్సు 25, ఎత్తు 5.2, యం.కాం, కులం రాజ్‌పుత్ (బొందిలి) ఇదే కులస్థులు మరియు బాబా ప్రేమికకుటుంబం నుంచి తగిన వరుడు కావలెనని కోరుతున్నారు.

# డాక్టర్ విలియం డాన్‌కిన్



ఒక విదేశీయుడు, ఇంగ్లీషువాడు మెహెర్‌బాబా మండలిలో శాశ్వత సభ్యునిగా ఎవరైనా ఉన్నారా? అని ప్రశ్నిస్తే విలియం డాన్‌కిన్ పేరు ముందుగా వినవడుతుంది. ఈయన్ని బాబా ప్రేమికులు క్లుప్తంగా **డాన్‌కిన్, డాన్** అని, క్లుప్తంగా, ప్రేమగా పిలిచేవారు. 1939లో మెహెర్‌బాబా బెంగళూరులో వున్నప్పుడు డాన్‌కిన్ వచ్చి బాబాతో శాశ్వతంగా మండలి సభ్యునిగా ఉండిపోయాడు. ఆ తర్వాత ఆయన తిరిగి తన దేశం వెళ్ళలేదు. డాన్‌కిన్ బాబాతోపాటు బ్లూ బస్ యాత్రలో, మస్తుల పర్యటనలలో పాల్గొన్నాడు. బాబా తన మండలివారితో జరిపిన నవజీవనంలో పాల్గొన్న ఏకైక యూరోపియన్ ప్రేమికుడు డాన్‌కిన్. ఐతే విశేషం ఏమంటే, డాక్టర్ విలియం డాన్‌కిన్ గురించి బాబా ప్రేమికులకు అందుబాటులో వున్న సమాచారం బహు తక్కువ. ఇటీవల భావుజీ కుమార్తె షీలా కల్చూరీ రాసిన గ్రోయింగ్ విత్ గాడ్ గ్రంథంలో డాన్‌కిన్ గురించి అరకొర సమాచారం లభిస్తుంది. కాగా, **డాక్టర్ పప్పూరి నికుంజ్, విశాఖపట్నం London Meher Baba News Lettter** లో ప్రచురించిన వ్యాసం ఆధారంగా డానికిన్ విశిష్ట వ్యక్తిత్వం గురించి **మెహెర్‌బాబా పాఠకులకు ప్రత్యేక శీర్షికగా అందజేస్తున్నారు. దయచేసి పరిశీలించండి.**

**-సంపాదకులు**

---

డాన్‌కిన్ 1911లో వింబుల్‌డన్, లండన్‌లో జన్మించాడు. ఈయన తండ్రి బైరాన్ డాన్‌కిన్ కూడా వార్తల్లోని వ్యక్తే. 1913లోనే ఆయన టిన్ డబ్బాలను ప్యాకింగ్ మెటీరియల్‌గా కనుగొన్న వ్యక్తికిగా ఆనాడు సుపరిచితుడు. తల్లి లూయిస్ కేరల్ ఫైన్ ఆర్ట్స్ టీచర్‌గా ప్రఖ్యాతి. డాన్‌కిన్ తన

20 సంవత్సరాల వయస్సులోనే సహారా ఎడారిలో సాహస ప్రయాణం చేసిన ధైర్యశాలిగా నాటి టైమ్స్ పత్రిక పతాక శీర్షికతో విశేష కథనాలు ప్రచురించింది. సహారా ఎడారిలో డాన్‌కిన్ చేసిన ఒంటెల మీద ప్రయాణాన్ని కూడా ఆనాటి రాయల్ జియోగ్రాఫికల్ సొసైటీ జర్నల్ ప్రముఖంగా ప్రచురించింది.

డాన్‌కిన్ మొట్టమొదటిసారిగా బాబాను 1931లో లండన్‌లో దర్శించుకున్నాడు. ఆ క్షణంలోనే అవతారునిపట్ల ఆకర్షితుడయ్యాడు. బాబాతో వుండిపోవాలన్నది తన ఆకాంక్ష అని బాబాతో నేరుగా చెప్పాడు. అప్పుడతనికి సుమారు 20 సంవత్సరాల వయస్సు. డాన్‌కిన్ అప్పట్లో వైద్య శాస్త్రం (యంబిబియస్) విద్యార్థిగా (St. Bartholomew's hospital, Lodon) వున్నాడు.

ముందు నీ చదువు పూర్తి చేసి, ఆ పిదప తన దగ్గరకు రమ్మనమన్నారు బాబా. ఆయన చదువు 1939లో పూర్తయ్యింది. యంబిబియస్ పట్టా చేతికందింది.

1933 నుండి 1939 దాకా, ఈ ఆరు సంవత్సరాలు బాబాకు తన మనోభావాలు తెలియజేస్తూ, ఎప్పటికప్పుడు ఉత్తరప్రత్యుత్తరాలు నెరిపాడు. చదువు పూర్తయ్యిందని తెలిసి, డాన్‌కిన్‌ని తన వద్దకు రావడానికి అనుమతిచ్చారు.

ఆ మాదిరిగా 1939 జూలైలో లండన్ నుండి ఓడలో బయల్దేరి బొంబాయి వచ్చి, అక్కడన్నుంచి అవతారుని ఆశ్రమానికి చేరుకున్నాడు. అప్పుడు ఆతని వయస్సు 28 సంవత్సరాలు. బాబాతో మస్తుల పర్యటనలో ఆసాంతం పాల్గొన్న డాన్‌కిన్ మస్తులు- భగవన్మత్తులు పేరిట ఇంగ్లీషులో ది వేఫేరర్స్ పేరిట చక్కని గ్రంథం సంకలనం చేశారు. ఈ గ్రంథం బాబా ప్రేమికులందరికీ డాన్‌కిన్ అందజేసిన ఒక చక్కని బహుమతి అనొచ్చు. ఒక రోజున బాబాతో మస్తుల కార్యక్రమంలో పాల్గొంటూ, బాబావారు చేస్తున్న ఈ మహత్తర కార్యాన్ని ఎవరైనా గ్రంథస్తం చెయ్యాల్సిన అవసరం వుందన్నాడు బాబాతో. తద్వారా రాబోయే తరాలకు అవతారుని కార్యక్రమ వివరాలు తెలుస్తాయన్నాడు. ఆ మాటలు పూర్తికాకుండానే, అందుకు నీవే సరైనవాడివన్నారు బాబా. నేటి నుండే ఆ పని ప్రారంభించమన్నారు. దాంతో డాన్ అవాక్కయ్యాడు. నేనెన్నడూ ఏదీ రాయలేదన్నాడు. పుస్తకం రాయడమనేది నాకు చాతకాదు బాబా అన్నాడు. ఏం ఫరవాలేదు. నేనున్నానని బాబా భరోసా ఇచ్చారు ఆ సమయంలో. ఆ మాదిరిగా బాబావారి మస్తుల పర్యటనపై సమగ్ర సమాచారం, ఆనాడు జరిగిన ప్రతి చిన్న విషయం ఉన్నది ఉన్నట్లుగా ఒక డైరీగా, డాన్ గ్రంథస్తం చేసి, బాబా ప్రేమికులందరికీ ఒక మహోపకారం చేశాడు. అదే సమయంలో ఇంగ్లీషులోని ఆ గ్రంథాన్ని తేట తెలుగులో అనువదించి, మనందరికీ ఎంతో సహాయం చేసిన శ్రీ తాడిమేటి అక్బర్ కృష్ణ, తాపేశ్వరం, గారిని కూడా ఈ సందర్భంలో మనం తప్పక గుర్తుంచుకోవాలి.

## నవజీవనంలో బాబాతో డాన్‌కిన్

బాబావారు నెరపిన న్యూ లైఫ్ సమయంలో బాబాతో పాల్గొన్న ఏకైక విదేశీయుడు..డా. డాన్‌కిన్. మెహెరాబాద్‌లో డాన్‌కిన్‌కి కేటాయించిన గది ఒక సైన్స్ ల్యాబ్‌లాగా వుండేదని షీలా కల్చురీ రాతలవల్ల తెలుస్తుంది. గాజు బీకర్లు, గ్యాసు స్టవ్‌లతో నిండి, ఎప్పుడూ ఏదో ఒక ప్రయోగంతో తలమునకలవుతుండేవాడట. ఒక రోజున ఓ తమాషా జరిగింది.
ఏం జరిగిందో తెలియదుకానీ, ప్రయోగం వికటించి టెస్ట్ ట్యూబ్ పగిలి గది అంతా పొగలు కక్కింది. డాన్ -షీలా ముఖాలు బొగ్గపులుసు వాయువుతో నల్లగా మారాయి. ఇది చూసి మండలివారు భయపడటమే కాదు, మెహెరాబాద్ ఇన్‌చార్జి పాద్రి డాన్‌పై కోపంతో బాబాకు ఫిర్యాదు చేస్తానని బెదిరించాడు. ఆ గదిని తగలబెడతావా? అంటూ డాన్‌పై రుసరుసలాడాడు పాద్రీ. డాన్‌కి – పాద్రీకి అస్సలు పొసగేది కాదు. పాద్రీతోనే కాదు, ఆ మాటకొస్తే ఈ పాశ్చాత్యుడికి స్థానికులెవరితో కలిసి మెలిసి తిరిగేవాడు కాదు. ఐతే ఈ విషయంలో పది పన్నెండేళ్ళు వయస్సున్న షీలా మాత్రం డాన్‌కు ప్రత్యేకం. అంత చిన్నపిల్లతో డాన్ ఎప్పుడూ సరదాగా వుండేవాడు. ఈ విషయాన్నే బాబా కూడా డాన్‌ని అడిగారు. ఇంత చిన్నపిల్లతో నీ స్నేహం భలేగుందన్నారు బాబా!! మెహెర్‌బాబా 1969 జనవరి 31న భౌతిక దేహం త్యజించినప్పుడు, మండలివారందరూ ఎంత ఆందోళన చెందినా డాన్ మాత్రం కించిత్ కూడా బాధపడలేదని గ్రోయింగ్ విత్ గాడ్ గ్రంథంలో షీలా కల్చురీ పేర్కొంటుంది. బాబా పడిన భౌతిక శ్రమను తాను కనులారా చూశానన్నాడు డాన్.
ఆ అనంతమైన భౌతిక బాధ బాబాకు నేటితో తప్పింది. బాబా భౌతికంగా నేడు మన మధ్యను లేకపోయినా, మనందరితో ఆయన వున్నాడు. ఆయనకు మరణం లేదు. మెహెర్‌బాబా సాక్షాత్తూ ఈ యుగావతారుడని, డాన్ అన్నాడు. మెహెర్‌బాబా 1969 జనవరి 31న భౌతిక దేహం త్యజిస్తే, మెహెరాబాద్‌లో అదే సంవత్సరం ఆగస్టు 9న అతి చిన్న వయస్సులో డాన్‌కిన్ బాబాలో లీనమయ్యాడు. అప్పటికి డాన్‌కిన్‌కు 58 సంవత్సరాల వయస్సు. చనిపోయే సమయంలో డాన్‌కిన్ అహ్మద్‌నగర్‌లోని ఖుస్రూ క్వార్టర్స్‌లో ఒక గదిలో వుండేవాడు. ఆ రోజు రాత్రి మందు బిళ్ళలు తీసుకోబోయి, హఠాత్తుగా తీవ్ర గుండెపోటుకు గురయ్యాడని వైద్యులు ధృవీకరించారు. అప్పటిదాకా ఆతనికి గుండె సంబంధిత వ్యాధి వుందని ఎవరికీ తెలియదు. డాన్‌కిన్ మస్తులు గురించి కాకుండా, బాబాతో తన స్వీయ అనుభవాలను కూడా, తన డైరీల ఆధారంగా ఒక పుస్తకం రాసే ప్రయత్నం చేశాడు. అందులో అనేక అరుదైన బాబావారి ఫోటోలను కూడా డాన్ సేకరించాడు. ఈ రచన గురించి షీలా కల్చురీతో మాటల మధ్యలో చెప్పాడని ఆమె అంటుంది. కానీ, అకస్మాత్తుగా డాన్ తుదిశ్వాస వదలడంతో,

ఖుస్రూ క్వార్టర్సు ఖాళీ చేసే సమయంలో చిత్తు కాగితాలతో ఈ అమూల్య రచన కూడా చెత్త బుట్టను చేరాయని శీలా కల్చూరి అభిప్రాయపడుతుంది. డాన్‌కు బాబాతో సుమారు 30 సంవత్సరాల సన్నిహిత సంబంధం వుంది. బాబాతో మస్తుల పర్యటనలలో, నవజీవనకార్యక్రమంలో పాల్గొన్నాడు. అంతేకాదు బాబా జరిపిన బ్లూ బస్ యాత్రలో పాల్గొన్నాడు. బ్లూ బస్ డ్రైవర్‌గా డాన్‌కి విశేష అనుభవం వుంది. బాబాకు సన్నిహిత వైద్యునిగా ఆతనికి అనుభవం వుంది. అలాగే బాబా మండలి సభ్యులలో బాబావారి నిత్య కార్యక్రమాలను సరైన టైం, తారీఖులతో సహా డైరీలలో నమోదు చేసిన వారి జాబితాలో డాన్‌కిన్ కూడా ముఖ్యుడు. అలాగే, డాన్ గొప్ప చిత్రకారుడు, ఫోటోగ్రాఫర్, చక్కగా మొక్కలు పెంచేవాడు. శాస్త్ర పరిశోధనలు, కారు డ్రైవింగు, కొండలెక్కడమంటే కూడా అతనెంతో ఇష్టపడేవాడు. నీవు నన్నెంతగా ప్రేమిస్తున్నావో నాకు తెలుసు. నా ఆదేశాలను సంపూర్ణ విధేయతతో పాటించడమే నీవు కోరుకునేదనీ నాకు తెలుసు. నాతో నీ అనుబంబంధం ఈనాటిది కాదు అన్నారు బాబా. బాబాని తప్పించి ఆయన మరేమీ ఆలోచించేవాడే కాదు. 1944లో బాబా ఒక సందేశంలో డాన్‌కి ఇలా రాశారు. నీవు నా ఆంతరంగిక మండలి సభ్యుడివి. కాబట్టి ప్రతీదీ దైవీ ప్రణాళిక ప్రకారం జరుగుతుందని అన్నారు. పాశ్చాత్య బాబా ప్రేమికులందరిలో విలియం డాన్‌కిన్ ఎంతో అదృష్టవంతుడని బాబా ఒక సందర్భంలో డాన్‌తో అన్నట్లు తన డైరీలలో నమోదు చేశాడాయన. ఆ అదృష్టం ఎలా వచ్చిందంటే, ఆతనికి బాబాతో గత జన్మల నుండి గల అనుబంధమేననీ బాబా అన్నారని డాన్ తన డైరీలలో రాసుకున్నాడు. ప్రస్తుతం, డాన్‌కి సంబంధించి కేవలం నాల్గు నోట్‌బుక్స్ దొరుకుతున్నాయి. మిగిలిన డైరీలన్నీ మటుమాయమయ్యాయి.

ఈ నోట్‌బుక్స్ ఆధారంగానే డాన్‌కిన్ గురించి ఒక చక్కని గ్రంథం రూపొందించాలనే ప్రయత్నం లండన్‌లోని ఆయన మిత్రులు అభిమానులు తలపెట్టారు. త్వరలో, ఆ పుస్తకం అవిష్కరణ జరుగుతుందని, మరింత సమాచారం లభిస్తుందని ఆశిద్దాం!!

# ఖోజాగూడాలో సత్సంగ్

ఖోజాగూడాలో 2015 డిశంబరు 12న ఉదయం 8.30 నుండి 10.30 దాకా సత్సంగ్ నిర్వహించారు. బాబా ప్రేమికులు పలువురు హాజరయ్యారు. కాగా, శ్రీ నోరి హనుమంతరావు, శ్రీ ఎంవిఆర్‌కె బాలాజీ, శ్రీ కిషన్‌రావు, కరీంనగరు తదితరులు బాబా సందేశాలపై ప్రసంగించారు. శ్రీ నోరి హనుమంతరావు ఖోజాగూడా గుహలో మెహెర్‌బాబా నిర్వహించిన మనోనాశ్ విశిష్టతపై సోదాహరణగా వివరించారని బాబా ప్రేమికులు శ్రీ పియస్‌కె శర్మ తెలిపారు.

# ఈస్టర్న్ గేదరింగ్ 50వ వార్షికోత్సవం

1962లో ఈస్ట్-వెస్ట్ సమావేశం బాబా సమక్షంలో పూణే గురుప్రసాద్‌లో జరిగింది. ఆ తర్వాత బాబా దర్శనం కోసం ఆయన ప్రేమికులు పరితపిస్తున్న సమయంలో 1965 మే 1 నుండి 6 దాకా కేవలం భారతీయుల్ని అనుమతిస్తూ పూణే గురుప్రసాద్‌లో బాబావారి దర్శన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆనాడు తెలుగువారు సుమారు 1400 బాబాను దర్శించుకున్నారు. అనేకమంది విదేశీయులు కూడా వచ్చి బాబాను దర్శించుకున్నారు. మొదటి రోజున అంటే మే 1న పూణే బాబా సెంటర్‌లో బాబా దర్శన కార్యక్రమం ఏర్పాటుచేశారు. మే 2 నుండి 6 దాకా ఐదు రోజులపాటు గురుప్రసాద్‌లో దర్శన కార్యక్రమం నిర్వహించారు. దేశంలోని అనేక ప్రాంతాల నుండి వచ్చిన బాబా ప్రేమికులు వేలాదిమంది ఆ ఐదు రోజులూ బాబాను దగ్గరగా దర్శించుకున్నారు. గురుప్రసాద్ వెనుక భాగంలో అతిపెద్ద చలువ పందిరి నిర్మించారు. సుమారు నాల్గువేలమంది కూర్చునేందుకు వీలుగా కుర్చీలు ఏర్పాటు చేశారు. స్త్రీ, పురుషులకు విడివిడిగా ఏర్పాటు చేశారు. కుల, మత, వర్గ బేధాలు లేకుండా యావన్మంది బాబా పాదాలకు ప్రణమిల్లారు. ఆనాడు బాబా ఎదుట ఎలాంటి ఉపన్యాసాలు లేవు. బాబా ఎలాంటి సందేశాలు ఇవ్వలేదు. అప్పుడప్పుడు ప్రేమికజన సందోహానికి అవసరమైన సూచనలు, సలహాలు ఇచ్చే అనౌన్స్‌మెంట్లు తప్పించి బాబావారి ప్రసంగాలు ఏమీ లేవు. ప్రతి రోజూ ఉదయం 9 నుండి 11 దాకా బాబా దర్శన కార్యక్రమం వుండింది.

విశాలమైన ప్రాంగణం. ఆ ప్రాంగణంలో అందరినీ ఒకేచోట కూర్చునేలా కుర్చీల ఏర్పాటు చేశారు. ముందువరుసలో అందరికీ అవకాశం రాదు కదా!! చలువ పందిళ్ళలో సగ భాగం నుండి చివరి దాకా కూర్చున్నవారికి బాబావారి దివ్యమంగళ రూపం సరిగ్గా కనపడదు. అందుకని వారు ఒక్కొక్కరే లేచి నిలబడితే, అందరికీ అసౌకర్యమౌతుంది. దాంతో, బాబావారేమన్నారంటే...మీరేమీ ఇబ్బంది పడొద్దు. నేను అప్పుడప్పుడు లేచి నిలబడతాను. మీ అందరికీ సమంగా కనబడేలా నేను లేచి నిలబడతామని చెప్పారు. అలాగే బాబా తన మండలివారి సహాయంతో లేచి నిలబడి చివరాఖరునున్నవానికి కూడా చక్కగా కనపడేలా వారి మనస్సు స్థిమితపడేలా చేశారు. ప్రేమావతారుని దివ్యమంగళ రూపం వారందరినీ ఆ ఆరోజులూ కట్టి పడేసింది.

**అంత పెద్ద గుంపులో..ఎవరో ఏ మూల నుండో గొణిగినట్లు...ఏముందీ ఈ సమావేశంలో పెద్దల ప్రసంగాలు లేవు. బాబావారి సందేశాలు లేవు.. మైకులున్నాయి కానీ అవి కేవలం అనౌన్స్‌మెంట్లకే పరిమితం..బాబాని ఎవరూ ఏదీ అడిగిందీ లేదు. ఆయన సమాధానం చెప్పిందీ లేదు. ఐనప్పటికీ విచ్చేసిన వేలాదిమంది**

స్త్రీ పురుషులు క్రమశిక్షణతో అలా పందిరి నీడలో, బాబాను దూరం నుండి తదేకంగా చూస్తూ, ఎలాంటి స్పర్శ జ్ఞానం లేక అలా కూర్చున్నారు. ఆఖరి రోజున అయ్యో. ఇక్కడకచ్చి ఆరు రోజులయినాయని, ఆఖరి రోజున జ్ఞప్తికి వచ్చింది. ఇది నిజంగా ఓ ప్రత్యేక సమావేశం కదా!! కాదా మరి? హాజరైన ప్రతి ఒక్కరికీ, ప్రాంతాల వారీగా, ఎత్తైన వేదికపై తెల్లని పొడవాటి సాద్రా ధరించి, మెడలో పూల దండతో, కోటి సూర్యకాంతులు వెదజల్లుతూ, తన ప్రేమికులను చూస్తూ, నవ్వుతూ ఆసీనులై వున్న అవతారుడిని దగ్గరగా దర్శించుకుని, ఆయన పాదాలను స్పృశించే అవకాశం బాబా కల్పించారు. అప్పటికే మెహెర్‌బాబాకు రెండు దఫాలు ఘోర కారు ప్రమాదాలు జరిగాయి. ఒకసారి అమెరికాలోని ఒక్లహోమాలో కారు ప్రమాదం జరిగింది. రెండవసారి మహారాష్ట్రలోని సతారా దగ్గర కారు ప్రమాదమయ్యింది. ఈ రెండు ప్రమాదాలతో మెహెర్‌బాబా శారీరకంగా విపరీతమైన బాధననుభవిస్తున్నారు. 1965 మే నెలలో ఒక వారం రోజులపాటు మెహెర్‌బాబా దర్శన కార్యక్రమం పూణేలో ఏర్పాటు చేశారని సంబంధిత వైద్యులకు తెలిసి, బాబాను ఆ కార్యక్రమాన్ని వాయిదా వేయమని అనేక విధాల సలహా ఇచ్చారు. బాబా అందుకు అంగీకరించ లేదు. మెహెర్‌బాబా అంతక్రితం ఎన్నడో I come for all, but I am for a few, అన్నారు. ఈ మాటలు అక్షర సత్యం. మెహెర్‌బాబా ఎంపిక చేసుకున్నవారందరూ ఆ ఆరు రోజులూ బాబాను దగ్గర నుండి దర్శించుకున్నారు. ఆనాడు బాబాని దర్శించుకున్న వారి అనుభూతి ఒక్కొరిదీ ఒక్కోరీతిన వుంది. ఆ అనుభవం వర్ణించలేనిదంటారు చాలామంది. ఆ అనుభూతి అనుభవపూర్వకమే అన్నారు. ఐతే..ఆనాడు బాబాని దర్శించుకున్న వారిలో ప్రస్తుతం విశాఖపట్నంలో వుంటున్న శ్రీ మాలిన సత్యన్నారాయణ తన విషయంగా ఇలా అన్నారు...ఈ మాటలు స్వర్ణోత్సవ సావనీర్‌లో గ్రంధస్తం చేశారు. శ్రీ సత్యన్నారాయణ ఈ సహవాస్ కార్యక్రమానికి వాలంటీర్‌గా హాజరయ్యారు. శ్రీ ఏ.వి. రాఘవులు, శ్రీ ఏ.ఎస్. జగన్నాథ్‌లు ఆయన సమకాలీనులు. వారందరూ మంచి స్నేహితులు. ఆనాడు వీరందరూ విజయవాడ నుండి కుటుంబ సమేతంగా పూణే సహవాస్‌కు హాజరయ్యారు. ఇక విషయానికి వస్తే, వాలంటీర్లందరికీ బాబా ప్రత్యేక దర్శన భాగ్యం కల్పించారు. వాలంటీర్లుగా పనిచేసిన వారి సేవలకు గుర్తింపుగానో ఏమో, బాబా చమత్కారంగా, తనను వాలంటీర్లు ముద్దాడ వచ్చున్నారు. బాబా శరీర భాగంలో ఎక్కడైనా చుంబించ వచ్చున్నారు. అందుకు ఎలాంటి నియమం లేదన్నారు. ఎంత చక్కని అవకాశం!! మన సత్యనారాయణ గారి మదిలో తళుక్కున ఓ ఆలోచన మెదిలింది. పంచ సద్గురువులలో ఒకరైన బాబాజాన్ మెహెర్‌బాబా నుదుటిన, రెండు కనుబొమ్మల నడుమ ముద్దాడింది. ఈ విషయం బాబా ప్రేమికులందరికీ తెలుసు. బాబాజాన్ ముద్దాడిన ప్రాంతంలో సత్యనారాయణ బాబాను

ముద్దుపెట్టుకుందామనుకున్నారు. క్యూలో నిల్చున్న ఆయన, తన వంతు వచ్చినప్పుడు అందుకు తగిన విధంగా సిద్ధమయ్యాడు. బాబా దగ్గరకు చేరుకోగానే, బాబావారి తలను తన రెండు చేతులతో గట్టిగా పట్టుకుని, బాబావారి భృకిటిన ముద్దాడాలన్నది సత్యనారాయణ గారి పథకం. తాను ఆ ప్రదేశంలో ముద్దు పెట్టుకుంటే బాబా ఎలా స్పందిస్తారో చూడాలన్నది శ్రీ నారాయణ గారి ఆలోచన. ఇలా ముందుకు కదుల్తున్న సత్యనారాయణ గారి మనస్సు విధాతకు తెలియదా? క్యూలో నిల్చున్న సత్యనారాయణ గారి అవకాశం రానే వచ్చింది. సరిగ్గా ఆ సమయంలో మెహెర్‌బాబా ప్రక్కనున్న ప్రేమికుని కేసి చూస్తుండటంతో ఆయన అవకాశం చేజారి పోయింది. ఐతే, క్యూలో తన వెనుకవానికి స్థానం కల్పించాలి కదా!! శ్రీ సత్యనారాయణ నిరాశతో ముందుకు నడుస్తుంటే, బాబా ఆయన్ని తన వైపుకి లాగారో ఏమో, తమాషాగా బాబా చెక్కిళ్ళపై సత్యనారాయణ తన ముద్దు పెట్టి ముందుకు కదిలారు.

ఇలా పలువురి అనుభవాలు..వ్యక్తిగతమైనవి, అనేకం. ఒకొక్కరిది ఒక్కో రీతిన వున్నాయి. ఆ మధురిమలను జ్ఞప్తికి చేసుకునేందుకే, 50 సంవత్సరాల తర్వాత స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా 2015 నవంబరు 13,14 తేదీలలో మెహెరాబాద్‌లో బాబా ట్రస్టువారు గ్రంధాలయ కమిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు.

ప్రక్క పేజీలలో ఆ వివరాలూ పరిశీలించండి!!

# రచనలకు ఆహ్వానం

బాబా సందేశాలపై, మీకు నచ్చిన అంశాలపై మీ రచనలను ఆహ్వానిస్తున్నాం. మీ ప్రాంతాల్లో జరిగే సహవాస్ కార్యక్రమ వివరాలను కూడా మా చిరునామాకు పంపండి. మీ సమాచారం మాకు ప్రతి నెలా 5వ తేదీ లోగా అందేలాగా పంపవల్సింది. **మా చిరునామా..**ఎడిటర్, బాబాస్ హౌస్, గోదావరి గార్డెన్స్, ఫ్లాట్ నంబరు 32, యాప్రాల్, సికింద్రాబాద్ - 500 087.
ఫోన్ 99595 53218. **ఇ-మెయిల్.** malladisukku@gmail.com.

## శ్రీ ఎన్.ఎస్. మూర్తి గారు బాబాలో ఐక్యం

శ్రీ ఎన్.ఎస్. మూర్తిగారు ది. 05.11.2015న బాబాలో ఐక్యమయ్యారు. వీరు బాబా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని కార్యకర్తలకు ఉత్సాహాన్నిచ్చేవారు. బాబా ప్రేమికులకు, వివిధ సెంటర్లకు డైరీలో బాబా పాటలు వ్రాసి ఇచ్చేవారు. మెహెర్ నామం ఒక కోటి వ్రాశారు.

# పూణే దర్శన స్వర్ణోత్సవాలు

**(ప్రకాష్ మెహెర్, విశాఖపట్నం)**

1965 మే 1 నుండి 6 వరకూ ప్రియతమ మెహెర్ బాబా కడసారిగా పూణేలోని గురుప్రసాద్‌లో దర్శనం ఇచ్చారు. కాగా, అవతార్ మెహెర్‌బాబా చారిటబుల్ ట్రస్ట్, 2015 నవంబరు 13, 14లలో మెహెరాబాద్‌లో ప్రత్యేక సహవాస్ నిర్వహించారు. రమారమిన 1200 మంది బాబా ప్రేమికులు ఈ రెండు రోజుల సహవాస్‌లో పాల్గొన్నారు. 1965 పాల్గొన్నవారికి ప్రత్యేక బాడ్జ్, స్వర్ణోత్సవ సందర్భంగా ప్రచురించిన 'సావనీర్'ను ఇచ్చి సహవాస్‌లో ప్రత్యేక స్థలాన్ని కూడా కేటాయించారు. రెండు రోజుల సహవాస్‌ను నాలుగు భాగాలుగా నిర్వహించారు. మెహెరాబాద్ కొండపై బాబా సమాధికి ఎదురుగా ఉన్న వేదికపైన ఎక్కువగా ఈ కార్యక్రమాలను నిర్వహించారు. 14వ తేదీ సాయంత్రం దిగువ మెహెరాబాద్‌లోని "ఏ" ఆడిటోరియంలో ఒక నాటికను ప్రదర్శించారు. దీంతో కార్యక్రమాన్ని ముగించారు.

ఇక వివరాల్లోకి వెళ్తే నవంబరు 13, శుక్రవారం ఉదయం శ్రీ జాల్, శ్రీమతి దాలీ దస్తూర్‌లు బాబాను పుష్పమాలంకృతుని చేయడంతో సహవాస్ కార్యక్రమం ప్రారంభమైంది. ట్రస్ట్ చైర్మన్ శ్రీ శ్రీధర్ కేల్కర్ తన స్వాగతోపన్యాసంలో, బాబా ఆశీస్సులతోనే ఈ సహవాస్ జరుగుతోందన్నారు. స్వర్ణోత్సవాలు మేలో జరగాల్సివుంది. కానీ, స్థానికంగా గల నీటి సమస్యవల్ల నేటికి వాయిదా వేశామన్నారు. వర్షాభావ పరిస్థితి వల్ల అహ్మద్‌నగర్‌కి నీటిని సరఫరా చేసే జలాశయం ఇంకిపోయింది. అందువల్ల కాస్త వేచిచూసి ఈ కార్యక్రమాన్ని రద్దు చేయాలేమో అనుకున్న పరిస్థితిలో, బాబాదయ వల్ల సెప్టెంబరులో కురిసిన కొద్దిపాటి వానలవల్ల అసాధ్యమౌతుందనుకున్న సహవాస్‌ను ఈ మాదిరిగా ఏర్పాటు చేయగల్గామన్నారు. అనంతరం, శ్రీ జాల్ దస్తూర్, మెహెర్‌నాథ్ కల్చూరీ, రమేష్ జంగ్లీ, ఆలీ రమ్జూ, ప్రతాప్ ఆహిర్, జిమ్మీఖాన్, శ్రీ హన్స్‌పాల్, గోకర్ణం శ్రీవాస్తవ్, శ్రీ ప్రకాష్ పాంచాల్, అలాగే, స్త్రీలకు కేటాయించిన సమయంలో శ్రీమతి డాలీ దస్తూర్, శ్రీమతి నిర్మలా గులాబ్ పాంచాల్ తదితరులు తమ 1965 దర్శన అనుభూతిని అందరితో పంచుకున్నారు. 'లార్డ్ మెహెర్'లో చదివిన విషయాన్ని ప్రస్తావించవద్దని కార్యక్రమ నిర్వాహకులు శ్రీ గోకర్ణం చెప్పినప్పటికీ అనేక మంది 1963, 1965 కార్యక్రమాలు కలబోసి వారు ఏ కార్యక్రమంలో పాల్గొన్నారో సరిగా గుర్తులేదని, తమ అనుభవాలను ఆసక్తికరంగా ఆనాటి కార్యక్రమ వర్ణనను బహు చక్కగా చేశారు. సాయంత్రం చీకట్లు అలుముకోగానే హెలెన్ రోవర్ (ఆస్ట్రేలియా)

తన 1965 దర్శన అనుభూతిని చిత్రీకరించి పంపిన లఘు చిత్రంతో బాటు **'ది ఏన్షియంట్ వన్'** చిత్ర ప్రదర్శనతో మొదటి రోజు సహవాస్ ముగిసింది. రెండో రోజు 14 నవంబరు శనివారం ఉదయం ప్రారంభ వేళలోనే ఆంధ్ర ప్రేమికులకు నిర్దేశించిన సమయంలో మెహెర్‌చంద్ నోరి, యాగంటి సుబ్బారావు, గుంటూరు కనకయ్య, చాగంటి సుబ్బారావు గారి కుమార్తె, వైజాగ్ మెహెర్ ప్రకాష్‌లను వేదికపైకి ఆహ్వానించారు. వీలైనంత మేర ఇంగ్లీష్‌లో ప్రసంగించమని సూచించారు. కేవలం దర్శన కార్యక్రమ అనుభూతిని మాత్రమే వివరించమన్నారు. మెహెర్‌చంద్ నోరీ కాస్త సమయం ఎక్కువ తీసుకొని ఆనాటి దర్శన కార్యక్రమంలో తీసిన గ్రూప్ ఫోటోలను చూపించారు. శ్రీ మెహెర్ ప్రకాష్, వైజాగ్ లార్డ్ మెహెర్‌లో 1965 దర్శన సందర్భంగా తన గురించి వచ్చిన ప్రస్తావనను ఆసక్తికరంగా వివరించారు. ఇది అన్ని భాషలవారిని అబ్బురపరిచింది. తెలుగువారి తర్వాత పూణే, కాన్పూరుల నుండి వచ్చిన ఉత్తరాదివారు తమ జ్ఞాపకాలను చక్కగా వివరించారు. రెండో రోజు ఉదయం సహవాస్ ముగింపులో శ్రీమతి లతా లిమాయి గానం చేసిన చక్కటి ఘుజల్స్‌తో ముగిసింది. ఆమె బాబా దర్బార్‌లో పాడిన ఘుజల్స్ వివరణతో బాటు బాబా ఎంతో ఇష్టపడి అనేకమార్లు పాడించుకున్న **"ఓ రాజాజీ దూర్ దేశ్ మత్ జానా రాజాజీ"** అన్న ఘుజల్ స్థానిక, జాతీయ ఆకాశవాణి అవార్డులకు నోచుకున్న వైనం వివరిస్తూ అదే ఘుజల్‌ను ముగింపుగా అలాపించి శ్రోతల మనస్సును ఎంతగానో దోచుకుంది. ఇక చివరిగా "ఏ" ఆడిటోరియంలో ముంబాయి బాబా ప్రేమికులు 'మహాత్మాగాంధీ బాబాతో సమావేశమైన అన్ని ఘట్టాలనూ క్రోడీకరించి ఒక నాటిక రూపంలో అద్భుతంగా ప్రదర్శించారు. విశేషం ఏమిటంటే వారి హిందీ సంభాషణలను సమాంతరంగా ఎఫ్.ఎం. రేడియో 88.5 బ్యాండ్‌పై ఇంగ్లీష్‌లో ప్రసారం చేశారు. విచ్చేసే బాబా ప్రేమికులు నిర్వాహకులకు వారి రాకకు సంబంధించిన సమాచారం సరైన వేళకు పంపలేదని, పంపినవారు రాలేదని, ఈ-మెయిల్స్ పంపినవారి సమాచారం ట్రస్టు పరిశీలించలేదన్నారు బాబా ప్రేమికుల ఫిర్యాదుల నడుమ తొలిరోజు కార్యక్రమం ప్రారంభమైనా, సహవాస్ ఆద్యంతం ఆసక్తికరంగా, ఆహ్లాదభరితంగా జరిగింది. మెహెరాబాద్ మన స్వస్థానం. మన తండ్రిగారి ఆవాసం. అక్కడ మనకు మంచి-మర్యాదలకు తావే లేదు.


# మెహెర్‌బాబా పత్రిక

మీ బంధుమిత్రులలో కనీసం ఒకరిద్దరినైనా ప్రోత్సహించి పత్రిక వార్షిక లేక జీవిత సభ్యత్వం చెల్లింపజేయండి. మరిన్ని వివరాలకు ఎడిటర్, మెహెర్‌బాబా, **995 955 3218**ని సంప్రదించగలరు.

# గురు ప్రసాద్ దర్శనంలో..,



ఆ దర్శన కార్యక్రమంలో ప్రియతమ బాబా పూణే "గురు ప్రసాద్"లో తన ప్రేమిక జనసందోహానికి దర్శనం ఇస్తున్నారు. **ఆ రోజు తారీఖు 1965 మే 4.** ఈ సంఘటన వివరాలు **లార్డ్ మెహెర్ 8** సంపుటిలో స్పష్టంగా లిఖించబడ్డాయి. కాగా, ఆ వివరాల్లోకి వెళ్తే, ఒక ఆరేళ్ళ బాలుడు తన తల్లితో బాబా దర్శనానికి క్యూలో నిల్చున్నాడు. తమ వంతు వచ్చినప్పుడు, ఆ తల్లి బాబా పాదాలకు ప్రణమిల్లుతుండగా, ఆమె ప్రక్కనే వున్న పిల్లవాడు, తన శక్తినంతా కూడగట్టి బిగ్గరగా **'అవతార్ మెహెర్ బాబాకి జై"** అని జయజయధ్వానం చేశాడు. ఈ చిన్ని సంఘటన మెహెర్‌బాబాని ఆకట్టుకుంది. వేలాదిమంది **అవతార్ మెహెర్‌బాబాకి జై** అని శ్లాఘిస్తున్నా, ఆ పిల్లవాని విషయం మాత్రం అవతారుని మనస్సు దోచుకున్నందువల్లే లార్డ్ మెహెర్‌లో చోటుచేసుకుందని మనం భావించవచ్చు. ఇటీవల నవంబర్ 13, 14 తేదీలలో ఆనాటి పూణే దర్శన కార్యక్రమ స్వర్ణోత్సవ వేడుకలు మెహెరాబాద్‌లో జరిగిన సందర్భంగా, స్వయంగా ఆనాటి ఆ బాలుడు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆ మాటల వెనుకనున్న విశేషాన్ని స్వయంగా వివరించే ప్రయత్నం చేశాడు. ఆ పిల్లవాడు మన తెలుగువాడే!! శ్రీ పి.వి.రమణారావు, తండ్రి గారిది రైల్వేలో ఉద్యోగం. ఆయన 1955 ప్రాంతంలో కలకత్తాలో ఉద్యోగంలో ఉన్నప్పుడు అక్కడి స్థానిక బాబా ప్రేమికులు శ్రీ ఎ.వి. రాఘవులు, శ్రీ బిలాస్‌పూర్ రామారావు, తదితరులద్వారా ఆయన బాబా పరిధిలోకి వచ్చారు.

ఆ దరిమిలా పూణే, మెహెరాబాద్, మెహెరాజాద్‌లలో మెహెర్‌బాబాను ఆయన దర్శించుకున్నారు. బాబా కార్యక్రమాలలో విశేషంగా పాల్గొన్న ఆ దంపతులకు 1959లో ఈ బాలుడు జన్మించాడు. కుటుంబంలోని ఆనాటి పరిస్థితులవల్లనో ఏమో, సరైన వయస్సులో ఈ పిల్లవానికి బారసాల జరగలేదు. పిల్లవానికిపిదప ఐదేళ్ళు వచ్చినా పేరు పెట్టలేదు. తండ్రి బదిలీపై ఒరిస్సా రాష్ట్రంలోని ఝార్సుగుడ ప్రాంతానికి వచ్చారు. స్కూల్లో చేర్పించాల్సి వచ్చింది. పిల్లవానికి పేరు పెట్టలేదని హెడ్మాస్టారుకి చెప్పి తాత్కాలిక పేరును స్కూలు రిజిష్టర్లలో నమోదు చేయించారు.

ఇది ఇలావుండగా, 1965 మే నెలలో ఆ పిల్లవానితో సహా తల్లితండ్రులు,

"One touching incident occurred when a child of about six years old accompanied his mother for darshan. When the mother was bowing down at Baba's feet, the youngster at her side shouted with force "Avatar Meher Baba ki Jai" •Page No. 4544 Lord Meher (Volume -VIII)

ఆతని తమ్ముడు, చెల్లెలుతో కలిసి సహవాస్‌కి హాజరయ్యారు. కానీ, సహవాస్‌లో ఆంధ్ర ప్రాంతంవారు క్యూలో బాబాని దర్శించుకోవల్సిందని ప్రకటించనప్పుడు, కుటుంబమంతటికీ ఒక్కసారిగా అవకాశం లభించ లేదు. తండ్రితో ఈతని తమ్ముడు పురుషుల క్యూలో నిల్చున్నాడు. కాగా, ఈ పిల్లవాడు మే 4 సాయంత్రం తల్లితో కల్సి బిలాస్‌పూర్, రాయ్‌పూర్ మొదలైన ప్రాంతాల వారికి దర్శనం ప్రకటించినప్పుడు, మహిళల క్యూలో నిల్చున్నారు. క్యూలో నిల్చున్న వీరికి బాబా ఆశీనులై యున్న వేదికను సమీపించగానే, తల్లి పిల్లవాడిని బాబా కూర్చున్న వేదికపై నిలుచుండబెట్టి, తాను బాబా దివ్య పాదాలకు ప్రణమిల్లింది. తెలిసీతెలియని ప్రాయంలోవున్న ఈ పిల్లవాడు ఆనందంతో, అప్రయత్నంగా బాబాకేసి చూస్తూ, బాబాకు అభిముఖంగా నిలబడి, "అవతార్ మెహెర్ బాబాకి జై" అని బిగ్గరగా అరిచాడు. నాడు అది చాలా సామాన్యమైన విషయం. కానీ, అవతారునికి అవగతం కానిదేముంటుంది.
బాబా ఈ సంఘటని లిఖించమని సంజ్ఞలు చేశారు. ఆ పిల్లవాడిని తనదగ్గరకు తీసుకురమ్మనమని, మండలి ప్రేమికుడైన ఏరుచ్‌కి చెప్పారు. బాబా దగ్గరకు వచ్చిన ఆ పిల్లవాడిని బాబా ప్రేమగా తన దగ్గరగా తీసుకున్నారు. ఎంతో సౌమ్యంగా పిల్లవాని కుడి చెంపను ముద్దాడారు. అనంతరం ఏం జరిగిందో ఆ పిల్లవానికి తెలియదు కానీ, పరమాత్ముని స్పర్శతో తనలో ఏదో ఒక మత్తు ఆవహింపజేసిందన్నాడు.
నేడు ఈ విషయాలన్నీ, తన తల్లి ద్వారా తనకు తెలిసొచ్చాయన్నాడు ఆ పిల్లవాడు. బాబా తనను ముద్దాడి తిరిగి తన తల్లికి ఇస్తున్నప్పుడు అక్కడి వారు పేరు అడిగారు. పిల్లవానికి అప్పటిదాకా పేరుపెట్టలేదన్న విషయం పాఠకులకూ తెలుసుకదా!! ఇదేమాటని, ఆ తల్లి బాబాకు సవినయంగా చెప్పింది. బాబాకు తెలియనిది ఏముంది?? మెహెర్ ప్రకాష్ అని బాబా పేరు పెట్టమని బాబా అందరి ఎదుట ప్రకటించారు. నేడు మెహెర్ ప్రకాష్ బాబా ప్రేమికులందరికీ సుపరిచితుడే. మెహెర్ ప్రకాశ్, విశాఖపట్నంలో రైల్వేలో ఉన్నతోద్యోగిగా పనిచేస్తున్నాడు. ఈ సంగతులు కుటుంబంలో తరచు గుర్తుచేసుకోవడం కద్దు. ఆ కార్యక్రమంలో ఈ విషయాన్ని బాబా నమోదు చేయమన్నారని చెప్పిన మా అమ్మ మాటలపై విశ్వాసం తక్కువగానే ఉండేది. అంతపెద్ద జనసందోహంలో ఇది సంభవమేనా? అనిపించేది. ఐతే, ఇటీవల లార్డ్ మెహెర్ 8వ సంపుటిలో ఈ విషయాల ముద్రణ చూశాక నన్ను నేను నమ్మలేకపోయాను. అమ్మ మాటలు గుర్తుకొచ్చాయి. *

## జీవిత సభ్యత్వం

**2015 నవంబర్ - డిశంబర్ నెలలో పంపిన వారి వివరాలు**

| నెం. | | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | నవంబర్ | జె. ఉపేందర్ , వరంగల్ | రూ. 1000.00 |
| 2. | నవంబర్ | కోడూరి శ్రీనివాస్, తిరుపతి | రూ. 1000.00 |
| | | మొత్తం | **రూ. 2000.00** |

# మెహెర్‌బాబా పత్రిక

మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/-. ఆన్‌లైన్‌లో పంపగోరువారు శ్రీమతి శారద, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, సైనిక్‌పురి బ్రాంచి, సికింద్రాబాద్.

**SB A/C NO: 173201000027973,**
**IFSC CODE: IOBA 0001732.**

వార్షిక సభ్యత్వం పోస్టులో మనీ ఆర్డర్, బ్యాంకు చెక్కు, లేదా డిమాండ్ డ్రాఫ్ట్, ద్వారా పంపువారు ఈ క్రింది పోస్టలు అడ్రస్సుకు పంపవల్సింది.

**మా అడ్రస్:**

ఎడిటర్, మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్,
బాబాస్ హౌస్, యాప్రాల్,
ప్లాట్ నెం. 32, జె.జె. నగర్ కాలనీ పోస్టు,
సికింద్రాబాద్-500087.
ఫోన్: 99595-53218.
**email: malladisukku@gmail.com**

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

**Editor: D. Nirmaladevi**

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2014-2016, **Dt.06-01-2014,** Date of Publication 17th of every month, Posted at Patrika Channel on 19 / 20th every month.